www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 155 ఆదివారం, మార్చి 01, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




- ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు
- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్



## ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..

మిగతా2లో...

## వేట్లపాలెం బాణసంచా తయారీ పరిశ్రమలో
# భారీ పేలుడు

### పేలుడు ఘటనలో 20మంది మృతి...పలువురికి గాయాలు

- సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన
- పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ
- 5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి
- రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు
- పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాం
- ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి





**కాకినాడ,ఫిబ్రవరి 28 :** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 21కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన

మిగతా2లో...



## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి


- టీచర్ల జీతలు తగ్గించాలని సూచిస్తారా..?
- విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ..?
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని

మిగతా2లో...

## ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

- 40మంది మృతి చెందినట్లు సమాచారం
- చాలామందికి గాయాలు..కొందరి పరిస్థితి విషమం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 28 :** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలుసంయుక్త దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలోనే హార్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 45 మంది గాయపడినట్లు తెలిపింది.

మిగతా2లో...

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్..

- ప్రారంభించిన ప్రధాని మోదీ



**రాజస్థాన్,ఫిబ్రవరి 28 :** దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిలోమా వైరస్‌ని కట్టిడిచేసే వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రధాని నరేంద్రమోదీ శనివారం రాజస్థాన్ లోని అజ్మేర్‌లో నగరంలో ఈ కార్య క్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తోపాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యం గా కేంద్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమంలో

మిగతా2లో...

## పామాయిల్ రైతులకు శుభవార్త

- టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర
- 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది
- పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

మిగతా2లో...

## కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

- గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు నిర్మాణాలు
- హరీష్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వ వివరణ



**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హరీశ్ రావు వ్యాఖ్యలపై

మిగతా2లో...

## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
44మందికి 5 లక్షల చొప్పున సాయం అందచేత
సచివాలయంలో బాధిత కటుంబాలకు నేరుగా చెక్కులు
ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్



2లో

## ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి..పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించు కోవాలి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి..మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే. జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు.ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

## రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

**కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర**

**ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ**

**తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర**

**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికె ట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొన సాగనున్న ది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిట ళు ,, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండను న్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు.




ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం.వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోట్ఫి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం.కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం.

## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

**హైదరాబాద్,ఫిబ్రవరి 28 :** మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల



పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నుతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చుని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీచైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

## మీ ప్రభుత్వంపై తిరగబడండి

**మీకు అండగా మా సైనిక శక్తి ఉంటుంది**

**ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం**

**వాషింగ్టన్,ఫిబ్రవరి 28 :** అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్మిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజలకు బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విమక్తి కల్పించే సందర్భమని అన్నారు. 'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలాచేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు. కాగా, 'అపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని, ఇళల్లోనే ఉండాలని సూచించింది. అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరింది.




## వేట్లపాలెం బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.సిఎం వెంట హోంమంత్రి అనిత, బిజెపి అధ్యక్షుడు పిఎన్‌వి మాధవ్ ఉన్నారు.

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్..

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా దేశమంతటా 14 సంవత్సరాల లోపు వయస్సున్న బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఉచితంగా ఇస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, స్కూళ్లలో ఈ టీకాలు వేస్తున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పీవీ టైప్ 16, 18తోపాటు టైప్ 6, 11 రకాల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందని కేంద్రం తెలిపింది.

## ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ పారామిలిటరీ 'ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్'కు ఈ ప్రాంతంలో స్థావరం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు. సదరన్ ఇరాన్?లోని మినాబ్ సిటీలో ఉన్న ఒక ఎలిమెంటరీ గర్ల్స్ స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబులేసింది. ఈ దాడిలో 40 మంది విద్యార్థినులు చనిపోయారు. చాలా మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మినాబ్ సిటీ ఈ బాంబు దాడులతో వణికిపోయింది. మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సౌదీ అరేబియా, అబుదాబితో సహా 8 దేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో అటాక్ చేస్తుండటంతో యూఏఈ, బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలు భయంతో వణికిపోతున్నాయి. బెహ్రాయిన్‌లోని అమెరికా మిలటరీ బేస్‌పై ఇరాన్ బాంబు దాడులు చేసింది. ఈ దాడి దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఖతార్ రాజధాని దోహాలో కూడా రెండు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు ఖతార్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఇదిలా ఉండగా.. బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలపై ఇరాన్ అటాక్స్‌ను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది.

## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

## కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరించింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్, ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది. ఓహెచ్‌టీ, సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. 592 మీటర్ల ఎత్తులో భూభాగం – గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. బోజగుట్ట రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.అంతేకాకుండా కరెంట్ ఛార్జీలు భారీగా ఆదా అవుతాయని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇక గోదావరి ఫేజ్– ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 300 ఎంజిడి నీటి తరలింపు లక్ష్యంగా నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## పామాయిల్ రైతులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /– ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/– పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు.

# రోడ్డుకు ఇరుపక్కల చెట్లను తొలగిస్తున్న సర్పంచ్ సరిత.



**రేగొండ, ప్రతినిధి ఫిబ్రవరి 28 (పీపుల్స్ న్యూస్):** నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామా లపై ప్రత్యేక దృష్టితో మౌలిక సదుపాయాలతో పాటు ప్రజల కు అనుకూలంగా రోడ్డు ఉండే లా ఇరుపక్కల పేరుక పోయినా చెట్ల కొమ్మలు పొదలను తొలగించుటలో నిమగ్నమవుతున్నారు. గోరికొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో రోడ్డుకు ఇరుప్రక్కల చెట్లను ముళ్ళ పొదలను గుంతలను గుంతలను జెసిబి సహాయంతో శనివారం గ్రామపంచాయతీ పనులను స్థానిక సర్పంచ్ కడవేన సరిత యుగంధర్ ఆధ్వర్యంలో పాలకమండలితో కలిసి శ్రీకారం చుట్టారు. గ్రామ శివారు లోని రహదారుల వెంట రైతులు వెళ్లేందుకు రోడ్డు ఇరువైపులా చెట్ల కొమ్మలు కమ్ముకొని ఉండడంతో జెసీబీ సహాయంతో తొలగించేందుకు సర్పంచ్ సరిత యుగంధర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ల పల్లి సర్పంచ్ కాడవేని సరిత యుగేందర్, ఉపసర్పంచ్. పున్నం రాజు, వార్డ్ మెంబెర్స్. శ్రీనివాస్, శివలక్ష్మి, స్రవంతి, అనూష, రమేష్, రావణ్ నాయక్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోటంచ బ్రహ్మోత్సవాలు 4న పునర్ ప్రారంభం.

**3న, హోలీ రోజు చంద్రగ్రహణం నేపథ్యం.**
**ఆలయ ఈవో మహేష్, చైర్మన్ సంపత్ రావు,**



**రేగొండ, ప్రతినిధి ఫిబ్రవరి 28 (పీపుల్స్ న్యూస్)** మండలం లోని కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మార్చి 3 న, హోలీ పండుగ, చంద్రగ్రహణం నేపథ్యంలో ఆలయంలో ఉత్సవాలను నిలిపివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు ఈవో మహేష్ తెలిపారు. తిరిగి 4న ఉత్సవాలు యధావిధిగా కొనసాగుతున్నట్లు వారి మేరకు పంచాంగ గ్రహీత వేద పండితునిచే ప్రకటనతో పాటు వీడియో విడుదల చేశారు. ఈ సంవత్సరం హోలీ పండుగ రోజు అనగా 3న మంగళవారం చంద్రగ్రహణం ఏర్పడుతున్న నేపథ్యంలో మంగళవారం మహా పూర్ణాహుతి కార్యక్రమం ఉదయం 9.00 గంటల లోపు సంపూర్ణంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. చంద్రగ్రహణ నియమాల ప్రకారం ఆలయ ద్వారాలు తాత్కాలికంగా మూసి వేయడం జరుగుతుందని భక్తులు గ్రహించాలన్నారు. గ్రహణం ముగిసిన అనంతరం సాయంత్రం సుమారు 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాలు నిర్వహించబడిన తరువాత, భక్తులకు స్వామివారి పునః దర్శన భాగ్యం కల్పించబడునని, అలాగే, హోలీ పౌర్ణమి రోజున రాత్రి జరగవలసిన మహా రథోత్సవం (పెద్ద రథం) 4న (బుధవారం) వైభవంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు గమనించి పెద్ద రథోత్సవ ఉత్సవాల్లో పాల్గొని వంతం చేసి స్వామివారి దర్శనాలకు భక్తులకు యధావిధిగా కల్పించడం జరుగుతుందని చైర్మన్ సంపత్ రావు ఈవో మహేష్ పేర్కొన్నారు. చంద్రగ్రహణం నేపథ్యంలో బ్రహ్మోత్సవాల మార్పును భక్తులు గమనించాలని వారు కోరారు.

# మేడారం అభివృద్ధి మాస్టర్ ప్లాన్

**శాశ్వత నిర్మాణాలకు ప్రాధాన్యం**
**జంపన వాగులో ఏడాది పొడవునా నీరు**
**ఐదు చెక్ డ్యాములకు ప్రణాళిక**
**అడవి రహదారుల విస్తరణకు కేంద్ర అనుమతుల ప్రక్రియ**
**మంత్రులు పొంగులేటి సీతక్క జాతర అనంతరం మంత్రుల సమీక్ష**







**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (పీపుల్స్ న్యూస్)**
మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దనసరి అనసూయ సీతక్క సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్ద రాజు దేవతల గద్దెల చుట్టూ రాతి నిర్మాణాన్ని, ఆలయ చుట్టూ ప్రకారం , ప్రధాన ఆర్చిలను, ప్రహరీ సాండ్ స్టోన్ చిత్రాలను, చుట్టూ డ్రైనేజీ, మీడియా టవర్ లను, గద్దెల చుట్టూ ఉన్నా గ్రిల్స్ లను ఆలయ ఫ్లోరింగ్ ను కులకషంగా పరిశీలిస్తున్నారు

# మన దర్జీ సోదరుల హక్కులను ప్రభుత్వం నెరవేర్చాలి




**నేలకొండపల్లి/ ఖమ్మం/ ఫిబ్రవరి 28/( పీపుల్స్ న్యూస్)**నేలకొండపల్లి నవభారత్ టైలరింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నేలకొండపల్లి టైలరింగ్ డే ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని దర్జీలు అందరు కలిసి నిర్వహించారు పొట్టి శ్రీరాములు చౌరస్తా నుండి ర్యాలీగా బయలుదేరి గ్రామంలోని ర్యాలీ నిర్వహించారు నవభారత్ టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వి విశ్వనాథ్ మాట్లాడుతూ టైలరింగ్ చేసేవారికి అందరికీ ఇల్లు పింఛన్లు పేదవాళ్ళకి ఇల్లు కట్టించాలని అన్నారు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని టైలరింగ్ వృత్తిని వర్కర్స్ ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రెసిడెంట్ ఎం అప్పారావు కోశాధికారి టి వెంకట రావు సెక్రెటరీ యాకూబ్ పాషా సలహాదారులు వాసు సుబ్బారావు సత్యనారాయణ గౌస్ జనార్ధన్ సైదులు శ్రీను కాసిం హరి విశ్వేశ్వర రావు రమేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# తప్పు జరిగిందా శ్రీరామా..!!?

**సీజ్ చేసిన కలప మాయం..?!**
**ములుగు జిల్లా అటవీశాఖలో కలకలం**
**వేరే శాఖలోకి వెళ్తూ..వెళ్తూ అధికారి కలప స్కాం**
**లక్షల విలువ చేసే కర్రను సొంతిట్లో దాచేసిన అధికారి**
**ఆరోపణలు రావడంతో నామమాత్రంగా విచారణ**
**ఆ తర్వాత గప్ చూప్.. ఇప్పటికీ అధికారి ఇంట్లోనే అక్రమంగా నిల్వ**
**స్వాధీనం చేసుకోకుండా మీన మేషాలు**
**జిల్లా అటవీశాఖ ఉన్నతాధికారుల వైఖరిపై పెరుగుతున్న అనుమానాలు**
**ములుగు జిల్లాకు సమీపంలో రేంజ్ ఆఫీసర్‌గా పనిచేసిన అధికారి**
**ఇటీవలే మరో కనక వర్షం కురిపించే మరో శాఖలో పోస్టింగ్**
**అటవీ అధికారిగా ఉన్నప్పుడు అంతా నా ఇష్టం అన్నట్లుగా వ్యవహరించిన వైనం**





**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (పీపుల్స్ న్యూస్):** ములుగు అటవీశాఖలో కలప మాయం కలకలం రేపుతోంది. అక్రమ రవాణా కేసులో స్వాధీనం చేసుకున్న లక్షల రూపాయల విలువైన కలప గల్లంతైందన్న ఆరోపణలు చర్చకు దారి తీస్తున్నాయి. అధికారిక రికార్డుల్లో సీజ్ చేసినట్లు నమోదు ఉన్నప్పటికీ, ఆ కలప మొత్తం డిపోలో అందుబాటులో లేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ములుగు జిల్లాకు సమీపంలోని ఒక రేంజ్‌లో పనిచేసిన అధికారి విధుల్లో ఉన్న సమయంలో స్వాధీనం చేసిన కలపలో కొంత భాగాన్ని అధికారిక గోదాములో కాకుండా తన సొంతింట్లోనే నిల్వ ఉంచినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం బయటకు రావడంతో శాఖలో అంతర్గత చర్చలు జోరందుకున్నాయి. అయితే బహిరంగంగా ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం సందేహాలకు తావిస్తోంది.

సీజ్ చేసిన కలపపై సందేహాలు

అటవీ సిబ్బంది కలపను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు రికార్డులు చెబుతున్నాయి కానీ డిపోలో ఉన్న నిల్వ పరిమాణం సీజ్ జాబితా లో ఉన్న పరిమాణంతో సరిపోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి సీజ్ చేసిన కలపలో కొంత భాగం సంబంధిత అధికారి నివాసంలోనే ఉందని విశ్వాసయంగా తెలుస్తుంది ఇది నిజమైతే అధికార దుర్వినియోగానికి ఇది స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి అధికారంలో స్వాధీనం చేసుకున్నాను వస్తువులను వ్యక్తిగతంగా దాచుకోవడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్నలు లేవనెత్తుతున్నారు ఆరోపణలు వెలుగులోకి రాగానే ఉన్నత అధికారులు ప్రాథమిక విచారణ చేపట్టినట్లు సమాచారం కానీ ఆ విచారణ ఫలితం ఏంటన్నది ఇప్పటివరకు వెల్లడించలేదు కలపను తిరిగి స్వాధీనం చేసుకోవడంపై కూడా స్పష్టత లేదు దీంతో శాఖ అధికారిపై అనుమానాలు పేరుగుతున్నాయి

మరో శాఖకు అధికారి జంప్

ఇదిలా ఉండగా సంబంధిత అధికారి ఇటీవల మరో శాఖకు బదిలీ అయినట్లు తెలుస్తుంది కీలక సమయంలో బదిలీ జరగడం ఆ తర్వాత వ్యవహారం స్థబ్బుగామారడం యాదృచ్ఛికమా అన్న చర్చ సాగుతుంది అటవీ అధికారిగా ఉన్న సమయంలో అంతా నా ఇష్టం అన్నట్లుగా వ్యవహరించాడు అన్న ఆరోపణలు కూడా ఉన్నతాధికారుల మౌనం పరిస్థితిని మరింత సందీగ్గంలోకి నెట్టింది సీజ్ వివరాలు నిల్వ పురోగతిపై పాదదర్శకంగా సమాచారం ఇవ్వాలని ప్రజా వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి చేసిన కలప పూర్తిగా డిపోలోనే ఉందా అధికారి ఇంట్లో నిల్వ ఉందన్న ఆరోపణల్లో నిజమెంత విచారణ నివేదిక ఎప్పుడు వెలుగులోకి వస్తుంది బాధ్యులపై చర్యలు ఉంటాయా అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి ములుగు అటవీ శాఖలో కడప మాయం వ్యవహారం ఇప్పటికీ సమాధానం లేని ప్రశ్నగానే స్పష్టత రాకపోతే శాఖ ప్రతిష్టకే మచ్చ పడే ప్రమాదం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి

# పామాయిల్ మొక్కలను పట్టించుకోరా?

**ఐటీడీఏ ఉద్యానవనంలో అధికారుల నిర్లక్ష్యం**
**గిరిజన రైతుల ఆవేదన**






**ఏటూరునాగారం ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (పీపుల్స్ న్యూస్)** గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి మండల కేంద్రంలో ప్రారంభించిన పామ్ ఆయిల్ మొక్కల పెంపకం అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారుతోంది. 2023 సంవత్సరంలో అప్పటి ఐటీడీఏ పీవో అంకిత్ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు పామ్ ఆయిల్ సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించి, ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. అదే సమయంలో ఐటీడీఏ పరిధిలోని ఉద్యానవనంలో సుమారు 9.5 ఎకరాల విస్తీర్ణంలో రూ.50 లక్షల వ్యయంతో పామ్ ఆయిల్ మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే అప్పటినుంచి ఇప్పటివరకు ఈ ఉద్యానవనాన్ని సంబంధిత అధికారులు పర్యవేక్షించకపోవడం గమనార్హం. మొక్కలకు తగిన నీటి సౌకర్యం లేకపోవడం, కంచ ఏర్పాటు చేయకపోవడంతో పశువులు, మేకలు మొక్కలను మేస్తుండటంతో అనేక పామ్ ఆయిల్ మొక్కలు ఎండిపోయి నశించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఐటీడీఏ పీవో గానీ, సంబంధిత అధికారులు గానీ ఉద్యానవనాన్ని తనిఖీ చేసిన దాఖలాలులేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యాలతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురికావడం వల్ల గిరిజన రైతుల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉద్యానవనాన్ని తనిఖీ చేసి, పామ్ ఆయిల్ మొక్కలకు నీరు, కంచ,సరైన సంరక్షణ కల్పించి ప్రాజెకు టను పునరుద్ధరించాలని గిరిజన రైతులు,స్థానికులు కోరుతున్నారు.

# గ్రామ గ్రామాన స్వచ్ఛందంగా పాల ప్యాకెట్లు నిషేధించండి

**పాల ప్యాకెట్లతో కొనుక్కొని మరి ప్రాణాల మీదికి తెచ్చుకోవాల్సిందేనా...?**
**మార్కెట్లోకి వచ్చే పాల ప్యాకెట్లు దాదాపుగా అన్ని కల్తిమయమేనా..?**
**ప్రభుత్వ యంత్రాంగం తనిఖీలు ఎక్కడ....?**
**ప్రజల ప్రాణాలకు విలువ లేదా......?**
**పాల కేంద్రాలు అధికారుల సమన్వయంతో నడుస్తున్నాయా...?**
**లేదా అధికారుల కనుసైగల్లో నడుస్తున్నాయా...?**
**చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీరాష్ట్ర అధ్యక్షులు**



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (పీపుల్స్ న్యూస్)**తెలంగాణ రాష్ట్ర రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసే విధంగా ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ చేసిన పిలుపు సంచలనంగా మారింది. గ్రామ గ్రామాన పాల ప్యాకెట్లను స్వచ్ఛందంగా నిషేధించాలన్న ఆయన విజ్ఞప్తి ఆరోగ్య పరిరక్షణపై రాష్ట్రవ్యాప్తంగా చైతన్య జ్వాలను రగిలిస్తోంది. ప్రజల ఆరోగ్యం అన్నది రాజకీయం కాదని, అది జీవనాధారం అని చుంచు కుమార్ స్పష్టం చేశారు. కల్తీ పాలు మెల్లగా శరీరంలోకి చొరబడే మౌనవిషమని, అది తరం తరాల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మార్కెట్‌లో విక్రయమవుతున్న ప్రతి పాల ప్యాకెట్‌పై నమ్మకం ఉంచే ముందు ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చిందన్నారు. పాలలో నీరు, పిండి పదార్థాలు, రసాయన మిశ్రమాలు కలపబడిన ఘటనలు దేశం లోని పలు ప్రాంతాల్లో వెలుగుచూసిన నేపథ్యంలో తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. నాణ్యత నియంత్రణ బాధ్యత కలిగిన సంస్థలు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నాయా, నమూనా పరీక్షల ఫలితాలు ప్రజలకు వెల్లడవుతున్నాయా అనే ప్రశ్నలు ప్రజల్లో పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు విలువ ఇవ్వడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యమని ఆయన గుర్తు చేశారు. పాల శాంపిల్స్ సేకరణ, ప్రయోగశాల పరీక్షలు, నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై కఠిన చర్యలు, లైసెన్సుల రద్దు వంటి చర్యలు పారదర్శకంగా జరగాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణలో నిర్లక్ష్యం ఉంటే ప్రజల్లో అనుమానాలు పెరగడం సహజమని వ్యాఖ్యానించారు. అయితే ఈ పిలుపు కేవలం నిరసన కాదని, ఇది సమాజ హితం కోసం తీసుకున్న బాధ్యతాయుత నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. పూర్తిస్థాయి నిషేధం వల్ల పాడి రైతులపై ప్రభావం పడే అవకాశమున్నప్పటికీ, ప్రజల ఆరోగ్యం ముందు అన్నీ చిన్నవేనని అన్నారు. ఆరోగ్య భద్రతే అసలు సంపద అని, ఆ సంపదను కాపాడుకోవడం కోసం సమాజం ఒకటిగా నిలవాల్సిన సమయం ఇదేనని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలు ఆయురారోగ్యాలతో, అద్దం ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో జీవించాలంటే ఆహార భద్రతపై రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. పాల ప్యాకెట్ల నాణ్యతపై సంపూర్ణ నమ్మకం కలిగే వరకు గ్రామస్థాయిలో చైతన్యోద్యమం అవసరమని పేర్కొన్నారు. ఈ ఉద్యమం ఒక రాజకీయ ప్రకటన కాదని, ప్రజల ప్రాణ రక్షణ కోసం ప్రారంభమైన సామాజిక బాధ్యతగా చూడాలని అన్నారు. ప్రజలు నాణ్యత గుర్తింపు ఉన్న ఉత్పత్తులను మాత్రమే వినియోగించాలి, తయారీ తేదీలు పరిశీలించాలి, అనుమానాస్పద పరిస్థితుల్లో అధికారులకు ఫిర్యాదు చేయాలి అని సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా ఆరోగ్య రక్షణను ప్రజల చేతుల్లోనే ఉంచాలని పిలుపునిచ్చారు. చుంచు కుమార్ ప్రారంభించిన ఈ చైతన్య యాత్ర తెలంగాణలో ఒక చారిత్రాత్మక మలుపుగా నిలిచే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యం అనే అంశాన్ని కేంద్రంగా చేసుకుని తీసుకున్న ఈ సంచలన నిర్ణయం రాష్ట్రంలో ఆరోగ్య పరిరక్షణ చర్చను కొత్త దిశలో నడిపిస్తోంది. భయం కాదు అవగాహన అవసరం. అనుమానం కాదు పారదర్శకత అవసరం. ప్రజల ఆరోగ్యం కాపాడటమే పరిపాలనకు నిజమైన అద్దం. తెలంగాణలో ఆరోగ్యభద్రతపై ప్రజలు మేల్కొంటే అది నిజమైన సువర్ణ యుగానికి నాంది అవుతుంది. సమాజ హితం కోసం ప్రారంభమైన ఈ ఉద్యమం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలుస్తుందా అన్నది రాబోయే రోజులు తేల్చనున్నాయి.

# జెడ్పీహెచ్ఎస్ పస్రా నాగరం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ




**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (పీపుల్స్ న్యూస్)**ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పస్రా నాగరం పాఠశాలలో శనివారం సాయంత్రం స్కూల్ డే (వార్షికోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, నాటికలు, గేయాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యా మరియు సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వన్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సాంస్కృతిక సంప్రదాయాలను అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ముద్దమైన సువర్ణ, డిఇఓ సిద్ధార్థ రెడ్డి, సర్పంచ్ సుమలత, ఏఎంవో శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంఈఓ దివాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు కృషి చేయాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# 'క్యాబ్ డ్రైవరే కబ్జారాయుడు'












**కోట్లకు పడిగెత్తాలని కొత్త అవతారం..!**
**242, 243 బొల్లారంలో ప్రభుత్వ భూమి కబ్జా..!**
**ప్రభుత్వ స్థలం బోర్డు ఎక్కడ..!**
**బొల్లారం జిహెచ్ఎంసి అధికారులు ప్రభుత్వ స్థలం ని కాపాడలేకపోతున్నారా..?**

**జిన్నారం : ఫిబ్రవరి 28 (పీపుల్స్ న్యూస్):**ఐడిఏ బొల్లారంలో ప్రభుత్వ భూమిపై కబ్జా వ్యవహారం కలకలం రేపుతోంది. సర్వే నంబర్లు 242, 243లోని కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలంపై ఓ క్యాబ్ డ్రైవర్ కన్నేశాడన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. వేగంగా డబ్బు సంపాదించాలని భావించిన అతడు ఏకంగా "కబ్జారాయుడు" అవతారం ఎత్తినట్టు తెలుస్తుంది.ఎన్నేళ్లు క్యాబ్ నడిపితే ఏమి వస్తుంది..? త్వరగా కోట్లు సంపాదించాలనే ఆశతో ప్రభుత్వ భూమినే లక్ష్యంగా ఎంచుకున్నాడని సమాచారం. రాత్రికి రాత్రే తాత్కాలిక గదులు నిర్మించి, ఆ స్థలాన్ని తనదేనని ప్రచారం చేస్తూ అమాయకులకు ప్లాట్లు చూపిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరి దగ్గర చోట్ల అడ్వాన్స్ పేరుతో డబ్బులు కూడా వసూలు చేసినట్టు తెలుస్తోంది.స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం, ఈ భూమి ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టంగా నమోదు అయి ఉన్నప్పటికీ, దానిని ప్రైవేట్ భూమిగా చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ప్లాట్లు విక్రయం జరిగి లక్షల్లో నగదు చేతులు మారినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారుల మౌనం అనుమానాలకు తావిస్తోంది. భూమిపై అక్రమ నిర్మాణాలు సాగుతుంటే అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వెంటనే సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూమిని రక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యవహారం పై ఉన్నతాధికారులు దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ చేపడతారా..? లేక ఇది కూడా మునుపటి ఘటనల్లాగే మరుగున పడుతుందా..? అన్నది చూడాల్సి ఉంది.

**ప్రభుత్వ స్థలం వినియోగంపై చర్చ... పార్కు, నర్సరీలా? కమ్యూనిటీ హాలా?**

జిన్నారం మండలం ఐడిఏ బొల్లారం అంబేద్కర్ నగర్ పరిధిలోని 242, 243 సర్వే నంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమి వినియోగంపై చర్చ హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థలంలో పార్కు లేదా నర్సరీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రాంతంలో పచ్చదనం పెంపు, ప్రజలకు విశ్రాంతి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదన ముందుకు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.

అయితే ఇదే సమయంలో స్థానిక బస్తీ వాసులు మరో డిమాండ్‌తో ముందుకు వచ్చారు. తమ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ లేకపోవడం వల్ల సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వాపోతున్నారు. అందువల్ల ఈ ప్రభుత్వ స్థలంలోనే కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

"పార్కు మంచిదే... కానీ మా అవసరం కమ్యూనిటీ హాల్" అంటూ స్థానికులు అభిప్రాయపడుతున్నారు. తమ పిల్లల కార్యక్రమాలు, మహిళా సంఘాల సమావేశాలు, పబ్లిక్ మీటింగ్స్ కోసం ఒక శాశ్వత వేదిక అవసరమని చెబుతున్నారు.ప్రస్తుతం అధికారుల స్థాయిలో చర్చలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. పార్కు--నర్సరీ ప్రతిపాదనను కొనసాగించాలా? లేక ప్రజల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని కమ్యూనిటీ హాల్ నిర్మించాలా? అన్న దానిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.


**ప్రభుత్వ భూమి చుట్టూ కంచె.!**

కొందరు కబ్జా రాయుళ్ల ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఏకంగా నిర్మాణాలు చేసి క్రయ విక్రయాలు జరుగుతుంటే.. రెవెన్యూ అధికారులు గానీ, మున్సిపల్ అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూమి విలువలకు అమాంతం రెక్కలు రావడంతో ఎక్కడికక్కడ భూములు కొందరు కబ్జారాయుళ్ల చేతులో నలిగిపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్ 242, 243 బొల్లారంలో ఉండే సుమారు 35 గుంటల ప్రభుత్వ స్థలం అన్ని అక్రాంతం కాకుండా చూసే బాధ్యత రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు తీసుకోవాలని ప్రజల గుర్తు చేస్తున్నారు.

# పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్.**

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 28 (పీపుల్స్ న్యూస్) :** శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే మాదాపూర్ పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఆసుపత్రి వారి సౌజన్యంతో సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ నవీన్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని సిబ్బందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ శిబిరంలో భాగంగా సిబ్బందికి రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, షుగర్, రక్తపోటు, కిడ్నీ పనితీరును తెలిపే క్రియాటినిన్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం కిడ్నీ సంబంధిత వ్యాధుల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తంలో క్రియాటినిన్, సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించారు.







కిడ్నీల ఆరోగ్యానికి ప్రతిరోజూ తగినంత నీరు త్రాగాలని, ఆహారంలో ఉప్పు వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని సూచించారు.ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు నియంత్రించుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను దూరం పెట్టవచ్చని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు

# సైబరాబాద్ లో పోలీస్ అధికారుల పదవీ విరమణ





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 28 (పీపుల్స్ న్యూస్) :** విధి నిర్వహణలో పోలీసులు చేసే త్యాగాల వెనుక వారి కుటుంబ సభ్యుల పాత్ర వెలకట్టలేనిదని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేసి పూలమాలలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈరోజు పదవీ విరమణ చేసిన వారిలో.. చందానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ గణపురం శ్యామ్ ప్రసాద్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కె. నాగేశ్వర్ రెడ్డి, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కొండా సత్యనారాయణ గౌడ్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ చిర్రా సత్యనారాయణ ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల





కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, అడ్మిన్ ఏడీసీపీ ఎఫ్. రెహ్మాన్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఏఓ అకౌంట్స్ వెంకట్ రెడ్డి, ఏఓ అడ్మిన్ జ్యోతిర్మణి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వాహన బీమా రాకెట్ ముఠా అరెస్ట్



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 28, (పీపుల్స్ న్యూస్ ) :** నకిలీ వాహన బీమా పాలసీలు తయారు చేసి ప్రజలను మోసం చేస్తున్న ముఠాను జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి భారీగా నకిలీ వాహన బీమా పత్రాలు, స్టాంపులు, వాటి తయారీకి ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం...... రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి మృణాల్ కుమార్ ఫిర్యాదు మేరకు, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌ఎల్‌బి నగర్, పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు ప్రముఖ బీమా సంస్థల పేర్లతో నకిలీ వాహన బీమా పత్రాలను తయారు చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదు ఆధారంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ సమాచారం ఆధారంగా ప్రత్యేక బృందంతో ఈ నెల 27వ తేదీన ఎన్‌ఎల్‌బి నగర్‌లో దాడులు నిర్వహించి రఘుల రవి, శివ కుమార్, ఎస్. కుర్తి మాణిక్యరావు, కొత్త బాబు రావు, రఘుల మహేష్, తదాకల గిరిధర్ గౌడ్, మోర నరసింహ, కుందుంగారి నాగరాజు, జెర్పుల కిషన్‌లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## పరగడుపున పాలను తాగాలా.. వద్దా.. తాగితే ఏమవుతుంది.. వైద్యులు ఏమంటున్నారు..?

గోరు వెచ్చని పాలను తాగడానికి చాలా మంది ఇష్టపడతారు. వీటిని తాగడం వల్ల హాయిగా ఉండడంతో పాటు నిద్ర బాగా వస్తుందని, జీర్ణక్రియ మెరుగుపడుతుందని నమ్ముతారు. అలాగే మరికొందరు పేగుల ఆరోగ్యం కోసం తమ రోజును గోరు వెచ్చని పాలతో ప్రారంభిస్తూ ఉంటారు.గోరు వెచ్చని పాలను తాగడానికి చాలా మంది ఇష్టపడతారు. వీటిని తాగడం వల్ల హాయిగా ఉండడంతో పాటు నిద్ర బాగా వస్తుందని, జీర్ణక్రియ మెరుగుపడుతుందని నమ్ముతారు. అలాగే మరికొందరు పేగుల ఆరోగ్యం కోసం తమ రోజును గోరు వెచ్చని పాలతో ప్రారంభిస్తూ ఉంటారు. పాలల్లో క్యాల్షియం, ప్రోటీన్ తో పాటు శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. కనుక పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఖాళీ కడుపుతో పాలను తాగడం మంచిదేనా.. అన్న సందేహం చాలా మందికి కలుగుతుంది. అలాగే పాలను త్రాగడంపై ఉన్న మరికొన్ని సందేహాలు, అపోహల గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.ఉబ్బరం, ఆమ్లత్వం..ఖాళీ కడుపున పాలు తాగడం కొందరికి కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. శక్తి స్థాయిలను పెంచుతుంది. అయితే మరికొందరికి ఖాళీ కడుపున పాలు తాగడం వల్ల ఉబ్బరం, ఆమ్లత్వం కలిగిస్తుంది. కనుక పాలను ఖాళీ కడుపున తీసుకోవాలా వద్దా అన్నది సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. పాలు పోషకమైనవే అయినప్పటికీ ప్రతి ఒక్కరు వాటిని ఖాళీ కడుపుతో తాగలేరు. కొందరిలో ఇది ఉబ్బరం, తిమ్మిరి, గ్యాస్ వంటి సమస్యలను కలిగించవచ్చు. కనుక సున్నితమైన జీర్ణక్రియ ఉన్నవారు పాలల్లో ఓట్స్ లేదా ఇతర గింజలను ఒక టేబుల్ స్పూన్ మోతాదులో కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపులో అసౌకర్యం తగ్గుతుంది. ఇక పాలను తాగడం వల్ల శరీర జీవక్రియ తక్షణమే పెరుగుతుందని భావిస్తారు. కానీ ఇది అపోహ మాత్రమే అని వైద్యులు చెబుతున్నారు.కండరాల పెరుగుదలకు..పాలల్లో ప్రోటీన్ ఉంటుంది. కండరాల పెరుగుదలకు, మరమ్మత్తుకు ఇది సహాయపడుతుంది. కానీ జీవక్రియను పాలు పెంచవని వైద్యులు తెలియజేస్తున్నారు. సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం, వ్యాయామం చేయడం, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల శరీర జీవక్రియ పెరుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే బరువు తగ్గాలనుకునే వారు ఉదయం పూట కాకుండా వ్యాయామం చేసే సమయానికి దగ్గరగా పాలు మంచిది. అదే విధంగా గోరువెచ్చని పాలు కడుపులో ఆమ్లత్వాన్ని నివారిస్తాయని భావిస్తారు. గోరు వెచ్చని పాలు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగించినప్పటికీ పూర్తి కొవ్వు పాలు ఆమ్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. సులభంగా ఆమ్లత్వం వచ్చే ధోరణి ఉన్నవారు తక్కువ కొవ్వు ఉన్న పాలు తాగడం మంచిది లేదా ఖాళీ కడుపుతో పాలు తీసుకోకపోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు.ఎవరి సొంత నిర్ణయం వారిది..అలాగే కొందరు పూర్తి అల్పాహారంగా పాలను మాత్రమే తీసుకుంటూ ఉంటారు. పాలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ వీటిని మాత్రమే అల్పాహారంగా తీసుకోకూడదు. కేవలం పాలను తాగి మధ్యాహ్నం భోజన సమయం వరకు ఉండడం అంత మంచిది కాదు కనుక పాలల్లో చియా గింజలు, ఓట్స్, అరటిపండు వంటి వాటిని కలిపి తీసుకోవడం మంచిది. ఇక కొందరు పాలను తాగడం వల్ల నిద్ర బాగా వస్తుందని ఉదయం పూట ఖాళీ కడుపుతో పాలు తాగుతూ ఉంటారు. పాలల్లో నిద్రకు సహాయపడే ట్రిప్టోఫాన్ ఉంటుంది. కానీ అది స్థిరంగా ఉండదు. నిద్ర బాగా పట్టాలనుకునే వారు ఉదయం పూట కంటే రాత్రి పడుకోవడానికి 30 నుండి 60 నిమిషాల ముందు పాలు తాగడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. అలాగే కొందరు పాలను మాత్రమే తాగడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయని భావిస్తారు. కానీ ఇది అపోహ మాత్రమే అని విటమిన్ డి తో పాటు ఇతర పోషకాలు తీసుకుంటేనే తగినంత క్యాల్షియం అంది ఎముకలు బలంగా తయారవుతాయని వైద్యులు తెలియజేస్తున్నారు. పాలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ వీటిని ఖాళీ కడుపున తీసుకోవాలా వద్దా అనే విషయం సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

## బరువు తగ్గాలంటే ఈ డ్రై ఫ్రూట్ తినండి.. కానీ

ప్రస్తుతం ఒబేసిటీ సమాజంలో చాలా పెద్ద సమస్యగా ఉంది. ఈ క్రమంలో బరువు తగ్గడం అనేది చాలామంది ముందున్న ప్రధాన లక్ష్యంగా మారింది. సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామంతో పాటు పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారాలను తీసుకోవడం బరువు తగ్గటానికి తప్పకుండా తీసుకోవాల్సినవి. అలాంటి ఆరోగ్యకరమైన ఆహారం విషయానికి వస్తే పిస్తా పప్పు ఒకటి.పిస్తా పప్పులో ఫుల్ పోషకాలు చిన్నదిగా కనిపించినా, ఇందులో ఉన్న పోషక విలువలు అన్నీ ఇన్నీ కావు. పిస్తా పప్పు బరువు తగ్గడంలో చాలా బాగా ఉపయోగపడుతుంది. పిస్తా పప్పులో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అంతేకాదు విటమిన్ దీ6, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరానికి శక్తినిచ్చేలా పనిచేయడమే కాకుండా, ఎక్కువసేపు తృప్తిగా ఉండేలా చేస్తాయి.బరువు నియంత్రణకు పిస్తా పప్పు ఫలితంగా మధ్య మధ్యలో ఆకలి వేయడం తగ్గి, జంక్ ఫుడ్ తీసుకునే అలవాటు తగ్గుతుంది. ఇది బరువు నియంత్రణకు ఎంతగానో దోహదం చేస్తుంది. ఇతర డ్రైఫ్రూట్స్‌తో పోలిస్తే పిస్తాలో కాలరీలు తక్కువగా ఉంటాయి. పిస్తాకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా కాపాడుతుంది. ఇది డయాబెటిస్ ను నియంత్రిస్తుంది. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఫలితంగా బరువు పెరగకుండా ఇది చూస్తుంది. ఎక్కువ పిస్తా పప్పు తింటే డేంజర్ అయితే, పిస్తా పప్పును పరిమిత మోతాదులోనే తీసుకోవాలి. రోజుకు సుమారు 20 నుంచి 30 పిస్తా పప్పులు సరిపోతాయి. ఉప్పు లేకుండా లేదా తక్కువ ఉప్పుతో ఉన్న పిస్తా తీసుకోవడం మంచిది. ఇది ఆరోగ్యాన్ని ఇస్తుంది. అధికంగా తింటే కాలరీలు పెరిగి, బరువు తగ్గడంలో ప్రతికూల ప్రభావం చూపవచ్చు.బరువు నియంత్రణకు పిస్తా మంచి ఎంపిక మొత్తంగా చూసుకుంటే, బరువు తగ్గాలని భావించే వారు సమతుల్య ఆహారం మరియు నియమిత వ్యాయామంతో పాటు, తినే ఆహారంలో కచ్చితంగా పిస్తా పప్పును చేర్చుకుంటే బరువు తగ్గడంలో సహాయకారి అవుతుంది. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, సహజంగా బరువు నియంత్రించుకోవాలనుకునే వారికి పిస్తా పప్పు మంచి ఎంపికగా చెప్పవచ్చు.


# నిద్రలో రెవెన్యూ యంత్రాంగం..?

## సర్వే నెంబర్ 10లో ప్రభుత్వ భూమిపై అక్రమ "వే బ్రిడ్జి" నిర్మాణం



**జిన్నారం : ఫిబ్రవరి 28 (పీపుల్స్ న్యూస్)**
జిన్నారం--గడ్డపోతారం ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 10లో ఉన్న ప్రభుత్వ భూమిపై అక్రమంగా వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి, ప్రారంభోత్సవానికి సైతం సిద్ధం చేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.గ్రామస్తుల సమాచారం మేరకు, కొంతకాలంగా ప్రభుత్వ భూమిలో "వే బ్రిడ్జి "నిర్మాణం జరుగుతుండగా, దీనిపై గత నెలలో అగ్రహారం శ్రీనివాస్ అనే గ్రామస్తుడు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆయన తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌ను కలవడంతో పాటు జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్, అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అయితే ఆదేశాలు ఉన్నప్పటికీ, నిర్మాణ పనులు ఆగకపోవడం గమనార్హం. రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా నిర్మాణం పూర్తి చేసి,



ప్రారంభానికి సిద్ధం చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా, రెవెన్యూ కార్యాలయంలోని ఓ అధికారి ఈ నిర్మాణాలకు పరోక్షంగా సహకరించారనే ఆరోప ణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, లేదా సహకారం వల్లే ఈ అక్రమ నిర్మాణం పూర్తి దశకు చేరిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నా చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సర్వే నెంబర్ 10లో నిర్మించిన అక్రమ వే బ్రిడ్జిపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**వే బ్రిడ్జ్ వెనుకుంది రెవెన్యూ డిపార్ట్మెంట్ నా..?**

ప్రధాన రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా వే బ్రిడ్జ్ నిర్మాణంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు కబ్జారాయుడు ఆయనకు ఎలాంటి పత్రాలు లేకుండా ఓపెనింగ్ కార్యక్రమానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములపై ఫోకస్ చేయకుండా అక్రమ సంపాదనకు అలవాటు పడింది ప్రజలు భావిస్తున్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా ఉన్న స్థలంలో ఏర్పాటు చేసిన బ్రిడ్జ్ ను తప్పనిసరిగా మూత వేసి, సీజ్ చేయాలని చాలామంది స్థానికులు పేర్కొంటున్నారు.

## నేను జోక్యం చేసుకునేవాణ్ణే కానీ.. అఫ్గాన్-పాక్ ఘర్షణలపై ట్రంప్ కామెంట్



**అఫ్గానిస్థాన్**, పాక్ ఘర్షణలపైఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంలో తన జోక్యం అవసరం లేనట్టు కనిపిస్తోందని అన్నారు . పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్, సైన్యాధిపతి ఆసిమ్ మునీర్‌పై ప్రశంసలు కురిపించారు. వాళ్లు గ్రేట్ అంటూ కొనియాడారు.'నేను జోక్యం చేసుకునేవాణ్ణే కానీ పాక్ ప్రధాని అద్భుతమైన వ్యక్తి. పాక్ జనరల్ కూడా గొప్ప వారే. వాళ్లిద్దరిపై నాకు చాలా గౌరవం ఉంది. ప్రస్తుతం పాక్ పరిస్థితి బాగానే ఉంది' అని ట్రంప్ శుక్రవారం విలేకరులతో వ్యాఖ్యానించారు.ఇటీవల అఫ్గానిస్థాన్, పాక్ మధ్య విభేదాలు పతాకస్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం కాబూల్, కాందహార్ సహా అఫ్గానిస్థాన్‌లోని 29 ప్రాంతాల్లో పాకిస్థాన్ వైమానిక దాడులకు దిగింది. అఫ్గాన్ ఉగ్రవాదులే టార్గెట్‌గా ఈ దాడులు చేసినట్లు ప్రకటించింది. ఈ దాడుల్లో 297 మంది అఫ్గానీ మిలిటెంట్లు, తాలిబాన్లు మరణించారని తెలిపింది. ప్రత్యర్థులు కోలుకోలేని విధంగా తమ సైన్యం దెబ్బకొడుతోందని పేర్కొంది. పాక్ సైన్యానికి దేశ ప్రజల పూర్తి మద్దతు ఉందని చెప్పింది.ఈ పరిణామాలపై అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి కూడా స్పందించారు. స్వీయ రక్షణ పాకిస్థాన్‌కు ఉన్న హక్కు అని కామెంట్ చేశారు. తాలిబాన్ల దాడుల నుంచి తనని తాను రక్షించుకునేందుకు పాక్ తీసుకుంటున్న చర్యలకు అమెరికా మద్దతు ఇస్తోందని అన్నారు.తమ దేశంలో జరుగుతున్న ఆత్మాహుతి దాడులకు అఫ్గానిస్థాన్ కారణమని పాక్ చాలా కాలంగా ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అఫ్గానిస్థాన్ మాత్రం ఈ ఆరోపణలను ఇప్పటికే పలుమార్లు ఖండించింది.

## చిన్నారిపై లైంగిక దాడి, హత్య.. డీఎంకే యువజన సభ్యుడు అరెస్ట్



**చెన్నై:** ఒక చిన్నారి అనారోగ్యంతో మరణించింది. పోస్ట్‌మార్టం పరీక్షలో లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ బాలిక హత్యకు కారణమైన అధికార డీఎంకే యువజన విభాగం సభ్యుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. (ఐవీఖ ౯శీబ్ష్ర వీవఎఎవతీ-ూతీతీవర్‌వఎ) తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భర్త నుంచి విడిపోయిన మహిళతో అధికార పార్టీ డీఎంకే యువజన విభాగం సభ్యుడు పెరియనాయగం సహజీవనం చేస్తున్నాడు. గత ఏడాది డిసెంబర్‌లో రెండున్నర ఏళ్ల వయస్సున్న ఆమె కుమార్తె తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఆసుపత్రికి తరలించగా ఆ బాలిక మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.కాగా, ఆ చిన్నారి మరణంపై ఆమె తండ్రి అనుమానం వ్యక్తం చేశాడు. పోలీసులు, చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బాలిక మరణంపై దర్యాప్తు జరిపారు. చిన్నారి మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించగా అంతర్గత గాయాలున్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఆ చిన్నారిపై లైంగిక దాడి జరిపి హత్య చేశారన్న అనుమానాలు బలపడ్డాయి. అయితే ఫోరెన్సిక్ తుది నివేదిక కోసం అధికారులు ఎదురు చూస్తున్నారు.మరోవైపు ఈ సంఘటన తమిళనాడు రాజకీయాల్లో దుమారం రేపింది. మహిళలు, పిల్లలపై నేరాలను అరికట్టడంలో డీఎంకే ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. అయితే నిందితులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు డీఎంకే ఎదురుదాడి చేసింది.కాగా, త్వరలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికార డీఎంకే యువజన విభాగం సభ్యుడైన పెరియనాయగంను పోలీసులు అరెస్ట్ చేశారు. పోక్సో చట్టంతో పాటు హత్య సెక్షన్ల కింద అతడిపై కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు సేకరిస్తున్నట్లు వివరించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. బస్సు-ట్రక్కు ఢీకొని ఆరుగురి మృతి




**రాజస్థాన్:** బలోత్రాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఒక ప్రైవేట్ స్లీపర్ బస్సు, ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని బలోత్రా, బోధ్‌పూర్(దీశీఎష్ట్రజూబతీ)లోని ఆసుపత్రులకు తరలించారు. వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. ఈ దుర్ఘటన రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా కళ్యాణ్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఒక ప్రైవేట్ స్లీపర్ బస్సు జోధ్‌పూర్ నుంచి సాంచోర్‌కు బయలుదేరింది. బలోత్రా జిల్లా సర్వాడి గ్రామ సమీపంలో బస్సు డ్రైవర్ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే ప్రయత్నం చేశాడు. అంతలోనే ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టాడు. దీంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే చనిపోయారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో క్షతగాత్రులను బస్సు నుంచి బయటకు తీసి ఆస్పత్రులకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.

## రైతులను నాశనం చేస్తున్న భారత్, అమెరికా ఒప్పందం



భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం దేశ రైతులను నాశనం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఏటా భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని గాంధీ అన్నారు. ఈ మేరకు పంజాబ్?లో బర్నాలాలో జరిగిన మజ్దూర్ కిసాన్ మహా ర్యాలీలో పాల్గొన్న రాహుల్, పలు వ్యాఖ్యలు చేశారు.అకస్మాత్తుగా ఎలా కుదిరింది?: రాహుల్వ్యవసాయ రంగంపై భిన్నాభిప్రాయాల కారణంగా ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచి పోయిందని ఆరోపించారు రాహుల్ గాంధీ. "పెద్ద ప్రశ్న తలెత్తుతుంది, ప్రధానమంత్రి నాలుగు నెలలుగా చేయని పని, ఆయన 15 నిమిషాల్లో ఎందుకు చేశారు?" అని ఆయన అన్నారు. వాణిజ్య ఒప్పందం అకస్మాత్తుగా ఎలా కుదిరిందని పశ్నించారు. ప్రతి సంవత్సరం భారత్ రూ. 9 లక్షల కోట్ల విలువైన యూఎస్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని మోదీ ట్రంప్‌నకు హామీ ఇచ్చారని ఆరోపించారు.ఆ పుస్తకం కోసం మాట్లాడాలని అనుకున్నా!మాజీ ఆర్మీ చీఫ్ మనోజ్ నరవణే పుస్తకంపై మాట్లాడాలని అనుకున్నానని, కానీ ఇటీవల లోక్‌సభలో మాట్లాడటానికి తనకు అనుమతి ఇవ్వలేదని రాహుల్ గాంధీ తెలిపారు. సరిహద్దు సమీపంలో చైనా దళాల కదలికల సమయంలో రాజకీయ నాయకత్వం నుంచి స్పందన లేకపోవడాన్ని ఆ పుస్తకం వివరించిందని ఆయన పేర్కొన్నారు.అయితే ఇప్పటికే పలుమార్లు రాహుల్ గాంధీ, భారత్- అమెరికా ఒప్పందంపై మాట్లాడారు. ఇటీవల అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో కేంద్ర ప్రభుత్వం రైతులకు ద్రోహం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దీర్ఘకాలంలో భారత వ్యవసాయ రంగంపై పట్టు సాధించడానికి మరొక దేశాన్ని అనుమతిస్తున్నారా అని ప్రశ్నించారు.ఆధారపడేలా చేయదా?డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్‌ను దిగుమతి చేసుకోవడం అంటే జన్యుమార్పిడి చేసిన అమెరికా మొక్కజొన్నను పాడి ఉత్పత్తిదారులకు అందించడమేనని రాహుల్? ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఇది దేశ పాల ఉత్పత్తులను అమెరికా వ్యవ సాయ పరిశ్రమపై ఆధారపడేలా చేయదా అని ప్రశ్నించారు. సోయా నూనె దిగుమతికి అనుమతిస్తే, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ సహా దేశవ్యాప్తంగా ఉన్న సోయా రైతులపై ప్రభావం ఉండదా అని నిలదీశారు.అదనపు ఉత్పత్తులు అంటే పప్పుధాన్యాలు సహా ఇతర పంటలను దిగుమతులకు భారత మార్కెట్‌ను తెరవాలనే ఒత్తిడిని సూచిస్తోందని రాహుల్ తెలిపారు. వాణిజ్యయేతర అడ్డంకులను తొలగిస్తామంటే భవిష్యత్తులో జన్యుమార్పిడి పంటలపై భారత్ తన వైఖరిని మార్చుకుంటుందా అని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రభుత్వం రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా!ఆ తర్వాత అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపించారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు.ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్? గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ? ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్? గాంధీ విమర్శించారు.

## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు టెహ్రాన్‌లో పేలుళ్లు



**ఇజ్రాయెల్-ఇరాన్ :** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్ మరోసారి ఇరాన్‌పై బాంబులతో విరుచుకుపడింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని సుప్రీం లీడర్ 86 ఏళ్ల ఆయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయాలు లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికా సైన్యాలు కలిసి ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఆయా కార్యాలయాల సమీపంలోనే బాంబులు పేలినట్లు సమాచారం. ఈ దాడులు జరిగిన టైంలో కార్యాల యంలో ఖమేనీ ఉన్నారా లేదా అనేది తెలియరాలేదు. అమెరికాతో సైనిక ఉద్రిక్తతల నేపథ్యంలో గత కొన్ని వారాలుగా ఆయన బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొనడం మానేశారు.ఇరాన్‌లో నిలిచిపోయిన మొబైల్ సేవలు మరోవైపు టెహ్రాన్‌పై ఎటాక్ జరిగిన విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా సైతం ధ్రువీకరించింది. ప్రస్తుతం టెహ్రాన్ నగరమంతటా సైరన్లు మోగుతున్నాయని, బాంబు పేలుడు శబ్దాలను విన్నామని తమ కథనాల్లో పేర్కొంది. ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ వెంటనే గగనతలాన్ని మూసివేసింది. దీంతోపాటు తమ దేశంలో మొబైల్ ఫోన్ సేవలను నిలిపివేసింది. అలాగే ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సురక్షిత ప్రాంతానికి తరలించింది.ఇరాన్‌పై ఎటాక్ చేశాం : ఇజ్రాయెల్‌తాము ఇరాన్‌పై దాడులు చేశామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ వెల్లడించారు. ఇజ్రాయెల్‌కు పొంచి ఉన్న ముప్పులను తొలగించేందుకే ఈ ఎటాక్స్ చేశామని స్పష్టం చేశారు. టెహ్రాన్‌పై తాము చేసిన దాడిలో ఎంతమంది చనిపోయారు, ఎవరు చనిపోయారు అనేది ఇంకా స్పష్టంగా తెలియదని ఇజ్రాయెల్ అధికార వర్గాలు తెలిపాయి. ఇక ఈ దాడిపై అమెరికా ఇప్పటివరకు స్పందించలేదు.ఇజ్రాయెల్‌లో అత్యవసర పరిస్థితిఈనేపథ్యంలో యావత్ ఇజ్రాయెల్‌లో ఆయన అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇజ్రాయెల్ దాడికి ప్రతిగా ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులు చేస్తుందనే ఆందోళనలతో ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో అత్యవసర పరిస్థితిని అమలు చేస్తున్నారు. అంతటా ఎయిర్ రైడ్ సైరన్లు మోగుతున్నాయి. బంకర్లలో దాక్కోవాలి అంటూ ప్రజలకు ఇజ్రాయెల్ ప్రభుత్వం ఎమర్జెన్సీ మెసేజ్‌లను పంపుతోంది. వెంటనే ఇజ్రాయెల్, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలు లక్ష్యంగా ఇరాన్ దాడులు చేస్తుందా ? చేయదా ? అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తమ దేశంపై దాడి జరిగితే, ఊరుకునేది లేదని బలంగా ప్రతిఘటిస్తామని గతంలో ఇరాన్ హెచ్చరించింది. ఈనేపథ్యంలో ఇరాన్ ప్రతిదాడి తప్పక చేస్తుందనే అంచనాలు వెలువడుతున్నాయి.

## ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌కు క్లీన్‌చిట్.. అన్నా హజారే ఏమన్నారంటే..!



**ఢిలీ:** లిక్కర్ పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా 21 మందికి కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ కేసులో ఉద్దేశపూర్వక కుట్ర ఏదీ లేదని తీర్పు చెప్పింది. అలాగే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ని తప్పుబట్టింది. దీన్ని ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే స్వాగతించారు. న్యాయ వ్యవస్థ అత్యున్నతమైనదని, కోర్టు తీర్పును అందరూ గౌరవించాలని హజారే పేర్కొన్నారు.మహారాష్ట్రలోని అహల్యానగర్ జిల్లాలోని తన స్వగ్రామం రాలేగావ్ సిద్ధిలో విలేకరులతో మాట్లాడుతూ.. 'మన దేశం న్యాయవ్యవస్థపై నడుస్తున్నదని, దేశంలో న్యాయవ్యవస్థ అత్యున్నతమైనదని చెప్పారు. న్యాయవ్యవస్థ కారణంగనే పలు రాజకీయ పార్టీలు, అనేక కులాలు, మతాలతో కూడిన ఈ దేశం సవ్యంగా నడుస్తోందని అన్నారు. బలమైన న్యాయవ్యవస్థ లేనప్పుడు నేరస్థులు పైచేయి సాధిస్తారని, దేశంలో అల్లర్ల లాంటి పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు.

# బంగాళాదుంపలను వంటల కోసం మాత్రమే ఉపయోగిస్తున్నారా - ఇలా వాడితే సూపర్ బెనిఫిట్స్



చాలా మందికి బంగాళాదుంపతో చేసే కూరలన్నా, వంటలన్నా చాలా ఇష్టంగా తింటారు. ఇది వంటలకే కాకుండా చర్మ సౌందర్యానికి కూడా అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇందులో చర్మ సమస్యల్ని తగ్గించే సుగుణాలూ బోలెడున్నాయి. అయితే, ఇలా అందాన్ని, ఆరోగ్యాన్ని అందించే బంగాళాదుంప, పాత్రలపై పేరుకున్న తుప్పును కూడా వదిలిస్తుందట. అంతేకాదు, సహజసిద్ధమైన క్లీనింగ్ ఏజెంట్?గా పనిచేయడంతో పాటు ఇంటి అవసరాలకూ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి, అదేలాగో ఇప్పుడు తెలుసుకుందాం!ఆ పాత్రల్ని మెరిపిస్తుంది : వాతావరణంలోని తేమ కారణంగా స్టీలు, ఐరన్ పాత్రలు తుప్పు పట్టడం సహజమే! అయితే, దీన్ని వదిలించడానికి స్టీల్ స్క్రబ్బర్ వంటివి వాడితే పాత్ర త్వరగా పాడైపోవడంతో పాటు మెరుపూ కూడా తగ్గిపోతుంది. అందుకే, దానికి బదులు బంగాళాదుంపను ఉపయోగిస్తే చక్కటి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో బంగాళదుంపను మందపాటి స్లైసుల్లా కట్ చేసుకొని, ఒక స్లైస్‌ను గిన్నెలు తోమే సోప్ లిక్విడ్‌లో ముంచి లేదంటే బేకింగ్ సోడాలో అద్దుకోవాలని అంటున్నారు. తర్వాత తుప్పు ఉన్న చోట నెమ్మదిగా రుద్దాలని పేర్కొంటున్నారు. ఫలితంగా, తుప్పు వదిలిపోయే అవకాశం ఉంటుందట. ఆ తర్వాత డిష్‌వాషింగ్ లిక్విడ్‌తో శుభ్రం చేసి పొడిగా తుడిచి ఆరబెడితే సరిపోతుందని సూచిస్తున్నారు. అంతేకాదు, వంటింట్లో తుప్పు పట్టిన చాకులు, కత్తులపై బంగాళాదుంప ముక్కతో రుద్ది ఓ ఐదు నిమిషాలు పాటు పక్కన పెట్టేయాలి. ఆపై సాధారణ నీటితో కడిగి పొడిగా తుడిచేస్తే సరిపోతుందట.మొటిమలు, మచ్చలకు 'చింతపండు ప్యాక్' – ఇలా చేయాలంటున్న నిపుణులు!వెండి నల్లబడిందా?: కాలమేదైనా వెండి నగలు, వస్తువులు నల్లగా మారుతుంటాయి. ఇలాంటప్పుడు బంగాళా దుంపలు మరిగించిన నీళ్లతో వెండి వస్తువుల్ని క్లీన్ చేయడం మంచి దంటున్నారు నిపుణులు. అది కూడా నీళ్లు బాగా వేడిగా, మరీ చల్లగా ఉండకుండా చూసుకోవాలని చెబుతున్నారు. ఈ నీటిలో ఆయా వస్తువుల్ని వేసి గంట పాటు వదిలేసి ఆ తర్వాత బ్రష్‌తో క్లీన్ చేయాలని సూచి స్తున్నారు. ఈ నీళ్లలో ఉండే స్టార్చ్ నల్లగా మారిన వెండి ఆభరణాలు లేదా వస్తువుల్ని తిరిగి మెరిపించే అవకాశం ఉంటుందని పేర్కొం టున్నారు.మాడిపోతే ఇలా చేయండి!: వంట చేసే క్రమంలో ఒక్కోసారి గిన్నెలు మాడి పోతుంటాయి. అయితే, దీన్ని వదిలించాలన్నా అందుకు బంగాళాదుంప చక్కగా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం మందపాటస్క్రబ్బర్ వంటివి వాడితే పాత్ర త్వరగా పాడైపోవడంతో పాటు మెరుపూ౹ స్లైస్‌లా కట్ చేసిన ఆలూ ముక్కను నిమ్మరసంలో ముంచి మాడిన ప్రదేశంలో రుద్దాలని పేర్కొంటున్నారు. ఆ తర్వాత దాన్ని 30 నిమిషాల పాటు అలాగే వదిలేయాలని చెబుతున్నారు. ఆ తర్వాత సబ్బు నీటితో నెమ్మదిగా రుద్ది కడిగితే మంచి ఫలితం ఉంటుందని చెబుతు న్నారు.మిర్రర్స్?: ఇంట్లో ఉండే గ్లాస్ కిటికీలు, డ్రెస్సింగ్ మిర్రర్లు మసకబారినట్లు కనిపిస్తుంటాయి. అలాంటప్పుడు, వాటిని శుభ్రం చేయటానికి బంగాళదుంప ముక్కను తీసుకుని రుద్దితే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని స్టార్చ్ అద్దాలు మసకబారకుండా చేయటంలో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నారు.చెక్క ఫర్నిచర్ ?: చెక్క వస్తువులు, లెదర్ బ్యాగులు, ఇతర వస్తువుల్ని శుభ్రం చేసుకునేందుకు బంగాళదుంప బాగా పనిచేస్తుంది. ఈ దుంప ముక్కలకు వెనిగర్, టీ స్పూన్ ఉప్పు, చేర్చి స్పాంజితో చెక్క ఫర్నీచర్ పై రుద్దితే అవి తిరిగి కాంతివంతంగా మారతాయంటున్నారు నిపుణులు. అంతేకాదు, దుస్తులు, కార్పెట్?లపై పడిన టమాట కెచప్? వంటి మరకలను ఆలూతో వదిలించవచ్చని తెలియజేస్తున్నారు. ఆలూ ఉడికించిన నీటిలో స్పాంజ్?ను ముంచి మరక పడిన చోట రుద్దితే మరక వదిలిపోతుందట.

# మిమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదనిపిస్తోందా? - అందుకు కారణం తెలిస్తే షాక్ అవుతారు!




తమల్ని ఎవరూ పట్టించుకోవడం లేదని కొంతమంది అనుకుంటూ ఉంటారు. తమకంటూ ఎవరూ లేరని, చుట్టూ ఉన్నవారు దూరం పెట్టారని భావిస్తారు. కానీ, నిజానికి మన అలవాట్లు, ఆలోచనా తీరు, మనస్తత్వమే కుటుంబ సభ్యులు, సన్నిహితులు లేదా బంధువులను మనకు దూరం చేస్తాయంటున్నారు మానసిక నిపుణులు. అందుకు కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!అభద్రతా భావం : దగ్గరి వారు ఎప్పుడూ తమకు మొదటి స్థానం దక్కుతుందని ఆశిస్తారు. కానీ, మీరు వేరే వారికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, వారు తమను తాము తక్కువగా చేసుకుంటారు. దీంతో వారు ' మాకంటే వారే ఎక్కువైపోయారా?' అనే ప్రశ్న వారిలో మొదలవుతుంది. తద్వారా మీతో ఉన్న అనుబంధం బలహీనం అవుతుంది. ఫలితంగా, మీకు తెలియకుండానే వారు క్రమంగా దూరం అవుతారు. ఈ క్రమంలో బయటి వ్యక్తులతో సంబంధాలు అవసరమే. కానీ, అవి మన దగ్గరి వారు దూరం అయ్యే విధంగా ఉండకూడదు. మన కష్టకాలంలో తోడుగా నిలిచే వారికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల బంధాలు విచ్ఛిన్నం కాకుండా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.వారంలో ఎన్ని సార్లు తలస్నానం చేయాలి? – ఎలా చేయాలి?అతిగా విమర్శించడం : ఎదుటివారిలోని తప్పులను మాత్రమే వెతుకుతూ, ఎప్పుడూ విమర్శిస్తూ ఉంటే వారు మనతో ఉండటానికి ఇష్టపడరు. ఇది వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంది. అలాగే, ఏదైనా అపార్థాలు వచ్చినప్పుడు 'నేనే ఎందుకు తగ్గాలి'? లేదా 'నేనే కరెక్ట్' అనే అహం మీకు, మీ సన్నిహితుల మధ్య గోడలు కడుతుంది. అలాకాకుండా ఉండాలంటే, మీ తప్పు ఉన్నా లేకపోయినా సర్దుకుపోయే గుణం ఉండాలంటున్నారు నిపుణులు.క్షమించలేకపోవడం : 'నీళ్లు ఎప్పుడూ ముందుకే వెళ్తాయి' అనే మాటను సాధారణంగా జీవత గమనాన్ని లేదా కాలాన్ని ఉద్దేశించి వాడుతుంటారు. ఎలాగైతే నదిలో పాత ప్రవాహం వెళ్ళి కొత్త నీరు చేరుతుందో, అలాగే గతంలో మీ సన్నిహితుల వల్ల బాధపడిన సంఘటనలు మార్చిపోయి వారితో సన్నిహితంగా మెరగాలంటున్నారు నిపుణులు. అప్పుడే మనతో అందరూ ఉంటారని సూచిస్తున్నారు.అబద్ధాలు : ఏ బంధానికైనా నమ్మకం పునాది లాంటిది. అబద్ధాలు చెప్పడం లేదా ఇచ్చిన మాట తప్పడం వల్ల మీపై వారికి నమ్మకం పోతుంది. దీనివల్ల మీ మధ్య దూరం పెరుగుతుంది. మళ్లీ ఆ సన్నిహిత్యం రావడం కష్టం. అందుకే, సన్నిహితుల వద్ద మీరు నిజాయితీగా ఉండండి. అప్పుడే, ఎలాంటి పరిస్థితుల్లో అయినా మిమ్మల్ని అర్థం చేసుకుంటారని నిపుణులు చెబుతున్నారు. అలాగే, ఎప్పుడూ మీతోనే ఉంటారని పేర్కొంటున్నారు.ఆర్థికంగా ఎదిగినప్పుడు : ఒక వ్యక్తి ఆర్థికంగా ఎదిగినప్పుడు, వారి ప్రవర్తనలో కూడా మార్పు వస్తుంది. అంతేకాదు, గతంలో మీకు ఆర్థికంగా సహాయం చేసిన అవసరం ఇప్పుడు లేదని వారితో నిర్లక్ష్యంగా వ్యవహరించవచ్చు. దీంతో వారి అవసరం మీకు లేదని భావించి దూరంగా ఉంటారు. లేదా మిమ్మల్ని చూసి వారికి అసూయ కలగవచ్చు. ఇలాంటి వ్యక్తిత్వం ఉన్నవారికి మీరు దూరంగా ఉండటమే మంచిదంటున్నారు నిపుణులు. కానీ, మిమ్మల్ని అర్థం చేసుకునే, ప్రోత్సహించే, తోడుగా ఉండే వారు మీఅవుతుంది. ఫలితంగా, మీకు తెలియకుండానే వారు క్రమంగా దూరం తో ఉండటం ఎంతో ముఖ్యమని చెబుతున్నారు. మంచి సంబంధాలు మనషులను, మనసులనూ బలంగా మారుస్తాయట.ఏదైనా బంధం బలంగా ఉండాలంటే సమయం, శ్రద్ధ అనేవి అవసరం. మీరు వారికి సమయం కేటాయించడం, తరుచూ వారిని కలుస్తూ ఉండటం వల్ల వాళ్లూ ఎప్పుడూ మీకు దూరంగా ఉండరు.ఏదైనా మనస్పర్థలు వస్తే మనసులో పెట్టుకోకుండా నేరుగా మాట్లాడి పరిష్కరించుకోవాలి.కేవలం అవసరం ఉన్నప్పుడే కాకుండా, అప్పుడప్పుడు ఫోన్ చేసి పలకరించడం లేదా పండగలకు, వేడుకలకు కలవడం వల్ల ఆప్యాయత పెరుగుతుంది.చిన్నచిన్న తప్పులను లేదా మాటలను పట్టించుకోకుండా వదిలేయడం నేర్చుకోవాలి. అహంకారం కంటే అనుబంధమే గొప్పదని భావించాలి.శుభకార్యాల కంటే, వారు ఏదైనా కష్టంలో ఉన్నప్పుడు అండగా నిలబడితే ఆ బంధం జీవితాంతం గుర్తుంటుంది.ఏదైనా ముఖ్యమైన విషయాల్లో నిర్ణయాలు తీసుకునేటప్పుడు మీ సన్నిహితులతో చర్చించడం వల్ల వారికి మీరు ఇచ్చే గౌరవం అర్థమవుతుంది.మీరు వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలియజేయడానికి పెద్ద పెద్ద పనులు చేయాల్సిన అవసరం లేదు. అప్పుడప్పుడు వారికి చిన్నచిన్న సర్ప్రైజ్?లు ఇవ్వడం లేదా వాళ్లు మీకు చాలా ముఖ్యమని అర్థమయ్యేలాగే చేస్తే బంధం బలపడుతుంది.కుటుంబ సభ్యులు, సన్నిహితుల?తో కలిసి భోజనం చేయడం, షాపింగ్, షికారుకు వెళ్లడం లాంటివి చేస్తుండాలి. అప్పుడే, వాళ్లంతా మీ కోసం ఉన్నారని అనిపిస్తుంది. దీంతో మిమ్మల్ని పట్టించుకోవడం లేదనే భావన దూరమవుతుందట.

# తిరుమల శ్రీవారి కొప్పెర అంటే ఏంటి తిరుమల హుండీగా ఉపయోగించే కొప్పెర చరిత్ర విశిష్టత



: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు వెలసిన తిరుమల భూలోక వైకుంఠంగా ఖ్యాతి చెందింది. నిత్యకల్యాణం పచ్చతోరణంగా భాసిల్లే తిరుమల ఆనంద నిలయం ఎన్నో అద్భుతాలకు నిలయం. ప్రతిరోజు స్వామి వారిని వేలాదిమంది భక్తులు దర్శించుకుంటూ ఉంటారు. శ్రీవారికి భక్తులు సమర్పించే కానుకలు హుండీలో సమకూరుతాయి. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్న భక్తులు గర్భాలయం నుంచి వెలుపలకు వచ్చి ప్రదక్షిణ వలయంలో వచ్చే మార్గంలో శ్రీవారి హుండీ ఉంటుంది. శ్రీవారికి భక్తులు సమర్పించే కానుకలు వేసే హుండీ పాత్రను కొప్పెర అంటారు. ఈ కథనంలో కొప్పెర అంటే ఏమిటి? కొప్పెర విశిష్టత ఏమిటి అనే విషయాలు తెలుసుకుందాం.కొప్పెర అంటే?కొప్పెర అంటే మూతి వెడల్పుగా ఉండే ఒక లోహపు పాత్ర అని అర్థం. తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ అసంఖ్యాక భక్తులు సమర్పించే కానుకలతో గబగబా నిండి పోతూ ఉంటుంది. కాబట్టి పెద్ద గంగాళంలా ఉండే పాత్రను హుండీగా తెల్లని వస్త్రం అడుగు భాగంలో ఉంచుతారు. ఆ హుండీ పాత్రను కొప్పెర అంటారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ కొప్పెరలనే హుండీలుగా వాడతారు. హుండీ నిండిందని తెలుస్తూనే అక్కడే ఉన్న సిబ్బంది మరొక హుండీని ఏర్పాటు చేస్తారు.వంశపారంపర్యంగా సేవలుఈ కొప్పెర దగ్గర ఉండే ఉద్యోగుల్లో కొంతమంది వంశపారంపర్యంగా హుండీల దగ్గరే పనిచేయడం, హుండీలు నిండిన వెంటనే వాటిని అలాగే కర్రల సహాయంతో మోసుకొని తిరుపతిలోని హథీరాంజీ మఠానికి తీసుకురావడం జరిగేది.కొప్పెర వాండ్ల పల్లిపూర్వం తిరుమల ఆలయ నిర్వాహకులైన మహంతులు ఈ మఠంలో హుండీలో డబ్బును లెక్కించేవారు. అలా హుండీల దగ్గర పనిచేసే వాళ్ళని కొప్పెర వాళ్లని, వాళ్లు నివశించే పల్లెకు "కొప్పెర వాండ్ల పల్లి" అనే పేరు వచ్చిందంటారు. శ్రీనివాసా మంగాపురం వెళ్లే దారిలో కొప్పెర వాండ్ల పల్లి ఉంది. అయితే ఇదంతా గతం. ప్రస్తుతం శ్రీవారి కానుకలన్నీ పరకామణిలో లెక్కిస్తున్నారు.పరకామణి అంటే?హుండీలో భక్తులు వేసిన డబ్బును, నగలను వేరు చేసి లెక్కించే దేవస్థానం ఖజానాకు పంపించే తంతును "పరకామణి" అంటారు. ఇది రెండు విడతలుగా జరుగుతుంది. రాత్రి హుండీని దేవస్థాన ఉద్యోగులు ఉదయం లెక్కిస్తారు. ఉదయం విప్పిన హుండీని మధ్యాహ్నం లెక్కిస్తారు. రాత్రి నిద్రించిన హుండీని "తోకముల్లె" అని అంటారు.దేవదేవునికి విలువైన కానుకలుకొప్పెరలో మన రూపాయలు కాకుండా విదేశీ కరెన్సీ, నాణేలు కూడా భక్తులు వేస్తుంటారు. హుండీ ద్వారా వచ్చే పట్టువస్త్రాలను దేవస్థానం వారు తమ పరిధిలోని ఆలయాలలో కావాల్సిన సేవలకు, పండుగలకు ఉపయోగించుకుంటారు. అలా ఉపయోగించలేక పోయిన పట్టువస్త్రాలను, నగలను, బంగారు వస్తువులను, వజ్రాలు పొదిగిన ఆభరణాలను, వెండి తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ కొప్పెరలనే హుండీలుగా వాడతారు. వస్తువులను వేలం వేస్తారు. వీటిలో విలువైన, నాణ్యమైన వాటిని శ్రీవారి ఖజానాలో భద్రపరుస్తారు.అత్యంత పవిత్రంతిరుమల శ్రీవారి కొప్పెర అత్యంత పవిత్రమైనది. ఇందులో కోటీశ్వరులు వేసే కోట్ల రూపాయల కన్నా పేదవాడు వేసే రూపాయంటే శ్రీవారికి ప్రీతికరమని అంటారు. రోజూ శ్రీవారికి కొత్త కొప్పెర అమర్చడం దగ్గర నుంచి తిరిగి ఆ కొప్పెరను దేవస్థానం ఖజానాకు తరలించే వరకు ప్రతి క్షణం దేవస్థానం ఉద్యోగులు అప్రమత్తంగా ఉంటారు. భక్తులు శ్రీవారికి సమర్పించే ప్రతి రూపాయికి తిరుమల తిరుపతి దేవస్థానం వారు జవాబుదారిగా ఉంటారు. ఇంత పెద్ద కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఒక్క తిరుమలలోనే జరుగుతుంది అంటే అది అతిశయోక్తి కాదు.పరకామణి సేవలుశ్రీవారి కానుకలు లెక్కించు అధికారం దేవస్థానం ఉద్యోగులతో పాటు మరికొంతమంది స్వచ్ఛంద సేవకులకు కూడా ఉంటుంది. పదవీ విరమణ పొందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు బ్యాంకు ఉద్యోగులు కూడా శ్రీవారి పరకామణి సేవలో పాల్గొనడానికి అర్హులు. అయితే ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. శ్రీవారి కానుకలు లెక్కించు భాగ్యం దొరకడం పూర్వజన్మ సుకృతం. ఆ భాగ్యం అందిన వారి జన్మ ధన్యం.ఓం నమో వేంకటేశాయ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# అమ్మవారికి పసుపు మాల- దాని వెనుక అసలు కారణమేంటో తెలుసా?



అమ్మవారు అనగానే ఆదిపరాశక్తి దుర్గాదేవి గుర్తుకు వస్తుంది. సౌభాగ్య సిద్ధి కోసం, దృష్టి దోష నివారణ కోసం అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేయడం అనేది ఒక ఆచారం. అయితే ఇది కేవలం ఆచారం మాత్రమే కాదు దీని వెనుక గొప్ప ఆధ్యాత్మిక, శాస్త్రీయ అంతరార్థం దాగి ఉంది. అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేయడం వెనుక ఒక అద్భుతమైన పౌరాణిక నేపథ్యం, అంతరార్థం ఉంది. దేవీ భాగవతం, ఇతర శాక్తేయ గ్రంథాల ప్రకారం పసుపు కొమ్ముల మాల వేయడం వెనుక ఉన్న ఆధ్యాత్మిక, శాస్త్రీయ అంతరార్థం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.అమ్మవారికి పసుపు కొమ్ముల మాల ఎందుకు వేస్తారు?పసుపు అనేది సౌభాగ్యానికి, మంగళానికి చిహ్నం. అమ్మవారు స్వయంగా పసుపు వర్ణంలో ప్రకాశిస్తుంటారు. అందుకే ఆ తల్లిని మంగళ రూపిణి అంటారు. పసుపు కొమ్ములు భూమి నుంచి ఉద్భవించిన స్వచ్ఛమైన ప్రకృతి ప్రసాదాలు. అమ్మవారిని ప్రకృతి స్వరూపిణిగా భావిస్తాం కాబట్టి, ఆమెకు ఇష్టమైన పసుపు కొమ్ములతో మాల వేసి ఆరాధిస్తాం. శుక్రవారం రోజు అమ్మవారికి పసుపు కొమ్ముల మాల సమర్పించడం మంచిది.పసుపు కొమ్ముల మాల వేయడంలో అంతరార్థం ఏమిటి?జన్మరాహిత్యం: పసుపు కొమ్మును భూమిలో పాతిపెడితే మళ్లీ మొలకెత్తుతుంది. కానీ దానిని ఉడికించి ఎండబెడితే అది మళ్లీ మొలకెత్తదు. మనలోని అరిషడ్వర్గాలను, కోరికలు దహించి వేసి, పునర్జన్మ లేకుండా తనలో ఐక్యం చేసుకోమని అమ్మవారిని వేడుకోవడమే ఈ పసుపు కొమ్ముల మాల వేయడంలో అంతరార్థం.ప్రతికూల శక్తులు తొలంచడంపసుపు ఒక అద్భుతమైన క్రిమిసంహారిణి. పసుపు మాల వేయడం వల్ల మన చుట్టూ ఉన్న ప్రతికూల శక్తులు తొలగిపోతాయని నమ్మకం.పసుపు కొమ్ముల మాల ఎలా వేయాలి?అమ్మవారికి వేసే పసుపు కొమ్ముల మాలలో ఉండాల్సిన పసుపు కొమ్ముల సంఖ్య మన సంకల్పాన్ని బట్టి ఉంటుంది. సాధారణంగా 108 కొమ్ములతో మాల తయారు చేస్తారు. అష్టోత్తర శత నామావళికి ప్రతీకగా 108 కొమ్ములతో మాల వేయడం అత్యంత శ్రేష్ఠమని శాస్త్రం చెబుతోంది. వీలు కాని వారు అందులో సగమైనా 54 కొమ్ములతో కూడా మాల తయారు చేసి అమ్మవారికి సమర్పించవచ్చు. కనీసం 21 లేదా 11 కొమ్ములతో మాల తయారు చేసుకోవడం శ్రేయస్కరం. పసుపు కొమ్ముల మాల వేసేటప్పుడు పసుపు దారంతోనే మాల కట్టడం చాలా ముఖ్యం. వీలైతే ఆ మాల కట్టేటప్పుడు లలితా సహస్రనామాలు పఠించడం మంచిదిపసుపు కొమ్ముల మాల ఫలితం ఏమిటి?వివాహం ఆలస్యం అవుతున్న వారు అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేస్తే త్వరగా కల్యాణ యోగం కలుగుతుంది. ముత్తైదువులు సౌభాగ్యం కోసం, భర్త శ్రేయస్సు కోసం అమ్మవారికి పసుపు కొమ్ముల మాల వేస్తారుదృష్టి దోష నివారణఇంట్లో లేదా వ్యాపారంలో నరఘోష, దృష్టి దోషాలు అధికంగా ఉన్నవారు అమ్మవారికి ఈ పసుపు కొమ్ముల మాల సమర్పిస్తే దృష్టి దోషాలు తొలగిపోతాయి.పసుపు కొమ్ముల మాల వెనుక ఉన్న పౌరాణిక గాథపురాణాల ప్రకారం, అమ్మవారు శుంభ-నిశుంభులనే రాక్షసులను సంహరించే క్రమంలో, వారి సైన్యాధిపతి రక్తబీజుడితో యుద్ధం చేయాల్సి వస్తుంది. రక్తబీజుడి రక్తం నేల మీద పడితే మళ్లీ వందలాది మంది రాక్షసులు పుట్టుకొస్తారు. యుద్ధం వల్ల కలిగే ఉగ్రతను, తాపాన్ని తగ్గించుకోవడానికి, యుద్ధంలో కలిగే గాయాల నుంచి ఉపశమనానికి అమ్మవారు ప్రకృతి ప్రసాదమైన పసుపును ఆశ్రయించిందని దేవీభాగవతంలో వివరించి ఉంది. పసుపులోని క్రిమిసంహారక గుణం, శాంతిని ఇచ్చే స్వభావం వల్ల అమ్మవారు ఉగ్రరూపాన్ని వీడి ప్రశాంతంగా మారుతుంది. అందుకే ఆమె చల్లని చూపు కోసం పసుపు కొమ్ముల మాల వేస్తాంప్రకృతి సంబంధంగాయత్రీ హృదయంలో చెప్పినట్లుగా, అమ్మవారు 'విరాడ్రూపిణి'. అంటే ఈ సృష్టి లోని ప్రతి అణువు ఆమె స్వరూపమే! పసుపులో పృథ్వీ తత్త్వం ఉంటుంది. గాయత్రీ హృదయం ప్రకారం, అమ్మవారి పాదాలు పృథ్వీ లోకానికి ప్రతీకలు. భూమి తనలోని సారాన్నంతటినీ ఒక కొమ్ము రూపంలో దాచి పెడితే అది పసుపు కొమ్ము అవుతుంది. భూమి సంపూర్ణ శక్తిని అమ్మవారికి మాలగా సమర్పించడంలోని రహస్యం ఇదే!ఎందుకు అమ్మవారికే వేస్తారు?హిందూ సంప్రదాయంలో స్త్రీకి 'పసుపు' సౌభాగ్య చిహ్నం. పార్వతీ దేవి తన ఒంటి నలుగు మిశ్రమం నుంచే కదా వినాయకుడిని సృష్టించింది. అంటే పసుపులో సృజనాత్మక శక్తి ఉంది. ఆ శక్తి అమ్మవారికే సొంతం కాబట్టి పసుపు మాల ఆమెకు ప్రీతిపాత్రం. లలితా సహస్రనామం ప్రకారం అమ్మవారిని 'హరిద్రా కుంకుమ ప్రియ' అని పిలుస్తారు. అంటే పసుపు, కుంకుమలంటే అమ్మవారికి అమితమైన ఇష్టం.పసుపు కొమ్ము మాల వెనుక ఉన్న ఆధ్యాత్మిక రహస్యం పసుపు కొమ్ము మాల వేయడం అంటే మనలోని "అజ్ఞానాన్ని" వదిలించుకోవడం. పసుపు కొమ్ములను దారంతో బంధించి అమ్మవారి పాదాల చెంత ఉంచడం వల్ల మన మనస్సు పసుపు లాగే పవిత్రంగా, మంగళకరంగా మారుతుందని భక్తుల విశ్వాసం. అమ్మవారికి పసుపు మాల వేస్తే ఆరోగ్యం, ఐశ్వర్యం రెండూ కలుగుతాయి.

ఓం శ్రీ మాత్రే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# చెంపదెబ్బ...గోడదెబ్బ !

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ



సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమికి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.

# విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం

**చట్టబద్ధంగా కేటాయించిన రెండెకరాలు లాగేసుకుంటారా**

**దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు**

**కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం**

**హైదరాబాద్,ఫిబ్రవరి28:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే హెచ్ఎండీఏ కు రూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామిజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్రమం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు, లక్షలాది మంది భక్తులు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు మండిపడ్డారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు, ఖమ్మంలో ఇళ్లు కూల్చి 800 మందిని రోడ్డున పడేశావు. నీ పాలనలో అంతా కూల్చడమే తప్ప, నిర్మాణం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స్ ఊఓచాః కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. వాటర్ వర్క్స్ కట్టాలంటే ఈ దేవాలయం స్థలమే దొరికిందా.. సరిగ్గా ఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239, 240 లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా, వాటర్ వర్క్స్ అక్కడ కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఆ 17 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అల్లుడికి, మేనల్లుళ్లకు, వాళ్ల అనుచరులకు భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ అక్రమంగా కట్టబెట్టారని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద నేనే స్వయంగా అడిగితే ప్రభుత్వం ఇచ్చిన జవాబు ఇది అని తెలిపారు.. 10 ఎకరాలు ఇస్తే వాళ్లు 17 ఎకరాలు కబ్జా పెట్టారని పేర్కొన్నారు. ఓపెన్ ఆక్షన్ వేస్తే ప్రభుత్వానికి వందల కోట్లు వచ్చేవి. కానీ లోపల లోపల నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని



మండిపడ్డారు. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం ఓఆర్ఆర్‌కు కిలోమీటర్ లోపల ఎలాంటి క్రషర్లు ఉండకూడదు.. కానీ రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసం ఇక్కడ ఏకంగా 5 రెడీమిక్స్ ప్లాంట్లు, క్రషర్లు పెట్టించారని హరీశ్‌రావు తెలిపారు. పక్కన ఉన్న బిల్డర్లంతా తన అల్లుడి దగ్గరే కంకర కొనాలని, లేకపోతే అనుమతులు ఇవ్వమని బెదిరిస్తూ దందా చేస్తున్నారని పేర్కొన్నారు. అల్లుడికి వ్యాపారం చేసుకోవడానికి 17 ఎకరాలు ఇస్తావు కానీ.. హిందూ ధర్మాన్ని ప్రచారం చేసే శారద పీఠానికి ఉన్న రెండు ఎకరాలను మాత్రం లాక్కుని కూలుస్తావా అని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే నీ ధర్మమా.. తక్షణమే ఆ అక్రమ క్రషర్లను క్యాన్సిల్ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా నిన్న రాత్రి 11:30 గంటలకు వందలాది మంది పోలీసులు, ఎంఆర్వోలు వచ్చి ఆలయం వద్ద పీఠాధిపతిని, నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాబినెట్ లో నిర్ణయం తీసుకునే ముందు పీఠాధిపతులతో మాట్లాడే కనీస సంస్కారం ఈ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఉదయం నేను ఇక్కడికి వస్తున్నానని తెలియగానే పోలీసులు, ఆర్ఐ, తహసీల్దార్ అందరూ పారిపోయారని హరీశ్‌రావు తెలిపారు. దొంగల్లా దాక్కోవాల్సిన అవసరం పోలీసులకు ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఉదయం స్వాములు పూజలు చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారని.. దేవాలయంలో ఏళ్ల తరబడి జరుగుతున్న పూజలను ఆపే హక్కు, ధైర్యం రేవంత్ రెడ్డికి ఎవరిచ్చారని నిలదీశారు. స్వామిజీ గారు వాగ్వాదానికి దిగాక అరగంట తర్వాత పూజకు అనుమతించారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లని చెప్పి రైతుబంధు, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్మెంట్ బంద్ చేసినావు.. ఇప్పుడు గుళ్లను కూడా వదులుతలేవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. దేవుని మీద పడ్డవాడు ఎవడూ బాగుపడలేదు.. నీకేదో పోయేగాలం దాపురించింది, ఆ దేవుడి శాపం నీకు తప్పక తగులుతుందని అన్నారు. క్యాబినెట్‌లో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు దయచేసి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి ఈ దేవాలయాన్ని, మఠాన్ని కూల్చకుండా కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ఈ దేవాలయ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకునే బాధ్యత మాదే అని.. ఎంత దూరమైనా పోరాడుతాం తప్ప రాజశ్యామల ఆలయాన్ని కూల్చనివ్వమని స్పష్టం చేశారు.

# మరోమారు భగ్గుమన్న పుత్తడి ధరలు

**• పెళ్లిళ్ల సీజన్ కావడంతో**

**సామాన్యుల బెంబేలు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28:** దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యుల అంచనాలకు అందని విధంగా మారుతున్నాయి. రెండు రోజుల పాటు దాదాపు స్థిరంగా కొనసాగిన ధరలు శనివారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో బంగారం ధర సగటున రూ.3 వేల మేర పెరగ్గా వెండి ధర కూడా చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఎగబాకింది. అసలే పెళ్లిళ్ల సీజన్ కావడంతో సామాన్యులకు ధరలు కంగారు పెట్టిస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,64,730లకు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఏకంగా రూ.3,160ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ పసిడి ధర కూడా రూ.2,900ల మేర పెరిగి రూ.1,51,000లకు చేరుకుంది. నగరంలో వెండి ధర కూడా రూ.5 వేల మేర పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి రూ.3 లక్షలుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర గరిష్ఠంగా రూ.1,65,820కు చేరింది. ముంబై, కర్ణాటక, బెంగళూరు నగరాల్లో మేలిమి బంగారం ధర రూ.1,64,730గా ఉంది. ఢిల్లీలో రూ.1,64,880ల వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర (10 గ్రాములు) చెన్నైలో రూ.1,52,000గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,51,000 వద్ద కొనసాగుతోంది. నగరాల వారీగా వెండి ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో కిలో వెండి ప్రస్తుతం రూ.3 లక్షలకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.2.95 లక్షల వద్ద కొనసాగుతోంది.



# ఏపిలో జోరుగా పెన్షన్ల పంపిణీ

**విజయనగరంలో సిఎం చంద్రబాబు హాజరు**

**పాలకొల్లులో మంత్రి నిమ్మల పంపిణీ**

**అమరావతి,ఫిబ్రవరి28:** ఏపీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శరవేగంగా సాగుతోంది. మార్చి1 ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే శనివారం పింఛన్లను పంపిణీ చేపట్టారు. ఉదయం 11 గంటల నాటికి సుమారు 82 శాతం మేర పింఛన్లు అందజేశారు. ప్రభుత్వం 62.76 లక్షల మంది లబ్దిదారులకు రూ. 2,725 కోట్లు విడుదల చేసింది. ఇప్పటి వరకు 51.86 లక్షల మందికి పింఛన్లు పంపిణీ అయ్యాయి. స్వర్ణవార్డు, స్వర్ణగ్రామ సిబ్బంది.. లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదుగా అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలస గ్రామంలో అక్కడ లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేపట్టారు. మరోవైపు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. వృద్ధురాలికి పింఛన్ అందజేసి ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలకు జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని



అన్నారు. అసెంబ్లీ నుంచి ఎస్కేప్, శాసనమండలికి వాకౌట్, రోడ్డుపై రప్పా రప్పా సంస్కృతి వైసీపీదని విమర్శించారు. 2029లో అధికారంలోకి వస్తే రాక్షసత్వం ప్రదర్శిస్తా మన్న వైసీపీ వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. మానవత్వంతో పనిచేసే కూటమి ప్రభుత్వమా లేక రాక్షసత్వం గల వైసీపీనా అని ప్రజలు తేడా బేరీజు వేసుకోవాలన్నారు. జగన్.. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోకుండా తప్పిదాలు చేస్తున్నారని తెలిపారు. పురాణకాలంలో యజ్ఞాలను అడ్డుకున్న రాక్షసుల్లా నేడు అభివృద్ధిని, మంచి కార్యక్రమాలను అడ్డుకునే దుష్టశక్తిగా వైసీపీ తయారైందంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గా దయాల ఓం ప్రసాద్



**కరీంనగర్ :** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా న్యాయవాది, సైకాలజిస్ట్, తెలంగాణ గ్రాడ్యుయేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, అమ్మచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దయాల ఓం ప్రసాద్ ను ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా ఓం ప్రసాద్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక న్యాయం చేస్తుందనే ఆశాభవం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ కారులు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ మేరకు తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులకు 8 వారాల్లో పెన్షన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని న్యాయమూర్తి జస్టిస్ విజయ సేన్ రెడ్డి తీర్పు ఇవ్వడం హర్షణీయమని ఓం ప్రసాద్ అన్నారు. తెలంగాణ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం, ఫోరం బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఓం ప్రసాద్ తెలిపారు. రాజకీయ పార్టీలను పక్కనపెట్టి ఉద్యమ కారులంతా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన నాయకులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు..





**కరీంనగర్ :** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా శనివారం స్థానిక కరీంనగర్లో మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ప్రధాన ప్రధాన కార్యదర్శి దుగ్గలి శ్రీధర్ ల ఆధ్వర్యంలో మేరు కులస్తుచే కేక్ కట్ చేయించి. శాలువాతో సత్కరించారు. కార్య క్రమంలో పాల్గొన్న మేరు కులస్తులు బీసీ కరీంనగర్ యువజన జిల్లా అధ్యక్షులు మంతెన కిరణ్ మాట్లాడు తూ చేతివృత్తి మీద ఆధారపడిన మేరు కులస్తులకు రెడీమేడ్ వస్త్ర వ్యాపారం చెంపపెట్టుగా మారిందన్నారు. వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కులస్తులని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని ,డబుల్ బెడ్ రూములు అందజేయాలని కోరారు. ముఖ్యంగా కుట్టు పని మీద ఆధారపడి జీవిస్తున్న మహిళలకు కుట్టు మిషన్లు ఉచితం గా పంపిణీ చేయాలని ,టైలర్ షాపులకు ఉచిత కరెంటు వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేరు కులస్తులు మాడిశెట్టి శ్రీనివాస్ అనిల్ కిషోర్ గోపి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

### శ్రీ చైతన్య టెక్నో స్కూల్ -- సిద్ధిపేట బ్రాంచ్





**సిద్ధిపేట :** హరిప్రియ నగర్, సిద్ధిపేటలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, సిద్ధిపేట బ్రాంచ్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమం ఉత్సాహ భరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సిద్ధిపేట భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మధుసూదన్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా మనో భావం పెంపొందించుకోవాలని సూచించారు. గౌరవ అతిథిగా షీ టీమ్స్ సీఐ దుర్గ గారు, ఆతిథ్య అతిథిగా ఎస్ఐ వికాస్ గారు హాజరై విద్యార్థులను అభినందించారు. విజ్ఞానం సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన 217 వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించబడ్డాయి. ఈ ప్రదర్శనలు విద్యార్థుల్లో శాస్త్రీయ జ్ఞానం అభివృద్ధి, సృజనాత్మకత మరియు ఆలోచనా శక్తి పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించాయి. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఏజీఎం: మధుసూదన్ రెడ్డి గారు ప్రిన్సిపాల్: అజాజ్ అలీ గారు డీన్: సునీల్ కాంత్ గారు కోఆర్డినేటర్: రామ్ బాబు గారు సీ ఇన్‌చార్జ్: హరిప్రసాద్ గారు ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు: బాబు గారు, కవిత గారు ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్: పద్మ గారు బోధన మరియు బోధనేతర సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం ఘన విజయంగా నిలిచింది. జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను మరింత బలోపేతం చేశాయి.

## 50వ డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తా..

### చెత్త సేకరణ కోసం నూతన ట్రాక్టర్ డివిజన్ కు కేటాయించిన సందర్భంలో కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు..



**కరీంనగర్ :** నగరపాలక సంస్థలో 50వ డివిజన్ ను క్లీన్ డివిజన్ గా మార్చి, ఆదర్శ వంత మైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. చెత్త సేకరణ నిమిత్తం 50 డివిజన్ కు నూతన నూతన ట్రాక్టర్ కేటాయించిన సందర్భంగా శనివారం రోజున ఆ వాహనాన్ని బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రారంభించి మాట్లాడారు. డివిజన్లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ కేటాయించిన కరీంనగర్ నగరకు పాలక సంస్థ మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా డివిజన్లో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాలు నిరంతరం సక్రమంగా జరిగేలా చేస్తామన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని ప్రజలను ఆయన ఈ సందర్భంగా కోరారు. రోడ్లపైన చెత్తాచెదారాన్ని వేయవద్దని, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి చెత్తను అందజేయాలని సూచించారు. డివిజన్ ను క్లీన్ డివిజన్ గా మార్చడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ప్రజలందరికీ సహాయ సహకారాలతో, సూచనలతో డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి నిరంతర కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

## సివిల్ డిఫెన్స్ - విపత్తుల్లో మానవాళికి రక్షణ గొడుగు

### (01 మార్చి "ప్రపంచ పౌర రక్షణ దినం" సందర్భంగా)

ఎస్ఎల్‌బిసి సొరంగంలో చిక్కుకొని పోయిన ఎనిమిది మందిని కాపాడడానికి దేశంలోని ప్రముఖ విపత్తు నిర్వహణ నిష్ణాత సంస్థలు సమన్వయంతో పని చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లభించలేదు. ఇలాంటి సందర్భాల్లోనే పౌర రక్షణ లేదా సివిల్ డిఫెన్స్ విభాగాలు తమ అమూల్య సేవలను అందిస్తాయి. పౌర రక్షణకు ప్రభుత్వ ప్రత్యేక యంత్రాంగం ఉన్నప్పటికీ ప్రతి పౌరుడు కనీస అవగాహన కలిగి ఒక పౌర రక్షకుడిగా అన్ని వేళల్లో సిద్ధంగా ఉండాలి. విపత్తులు చెప్పి రావు. సత్వరమే స్పందించని యెడల ఆస్తి ప్రాణ నష్టాలు నమోదు అవుతాయి. విపత్తు నియంత్రణకు పౌరులు సైనికుల్లా ముందుకు రావాలి. విపత్తు నిర్వహణ విభాగాలకు తమ తోడ్పాటును అందించాలి.

ప్రపంచ పౌర రక్షణ దినం:
విపత్తు నిర్వహణ ద్వారా నష్టాలను తగ్గించడానికి 'అంతర్జాతీయ పౌర రక్షణ సంస్థ' చొరవతో 1990 నుంచి
ప్రతి ఏట 01 మార్చి రోజున "ప్రపంచ పౌర రక్షణ దినం" లేదా "వరల్డ్ సివిల్ డిఫెన్స్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. పౌర రక్షణ సంస్థలు లేదా సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్లు ఆపద కాలాలు, ఆకస్మిక విపత్తులు, అత్యవసర సేవలను అందించడం, పలు సంస్థల సమన్వయ సహకారాలు,ప్రజల చొరవతో మెరుగైన విపత్తు స్పందన కొనసాగిస్తూనే ఉన్నాయి. ప్రకృతి విపత్తులెన్నో వరదలు,భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, అంతర్గత సంక్షోభాలు, యుద్ధాలు, ఆకస్మిక ప్రమాదాలు లాంటివి జరిగినపుడు పౌర రక్షణ సేవలు అందించడం జరుగుతుంది. పౌర రక్షణ సేవకుల శిక్షణ, అవగాహన, ప్రచారం, అత్యవసర అభ్యాసాలు లాంటివి నిర్వహించడం నిరంతరం జరుగుతూనే ఉన్నది.
ప్రపంచ పౌర రక్షణ దినం-2026 ఇతివృత్తం:
2026 ప్రపంచ పౌర రక్షణ దినం ఇతివృత్తంగా "సుస్థిర భవిష్యత్తుకు పర్యావరణ ప్రమాదాల నియంత్రణ (మేనేజింగ్ ఎన్విరాన్‌మెంటల్ రిస్క్స్ ఫర్ ఏ రిసిలియెంట్ అండ్ సస్టేనబుల్ ఫ్యూచర్)" అనబడే అంశాన్ని నిర్ణయించి అవగాహన కల్పిస్తున్నారు. విపత్తుల సమయంలో పౌర రక్షణ విభాగాలు ముందస్తు హెచ్చరికలు చేయడం,ప్రాణ ఆస్తి నష్టాలను తగ్గించడం, వైద్య సేవలు- ప్రథమ చికిత్స సేవలతో ఈపదల్లో కూరుకుపోయిన వారిని కాపాడడం, సమాజాన్ని జాగృత పరచడం, విపత్తు నిర్వహణ సంస్థల సమన్వయ సహకార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.
మానవాళికి ఆకస్మికంగా వచ్చిపడే విపత్తుల నుంచి తక్కువ నష్టాలతో బయట పడడానికి మనకి మనమే రక్షణ కల్పించుకోవాలి. ప్రతి పౌర సమూహంలో ఒక విపత్తు నిర్వహణ సంఘం ఏర్పడి తగు శిక్షణను పొంది ఉండడం మంచిది.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## వివక్షను రూపుమాపడానికి మానవ హారం పడదాం !

### (01 మార్చి "శూన్య వివక్ష దినం" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా వివక్ష కోరులు చాచింది. "నువ్వు తక్కువ కులం వాడివి, నువ్వు కర్రెగా ఉన్నావు, నువ్వు దొడ్డుగా ఉన్నావు, నువ్వు పేదోడివి,నువ్వు అబలవు" లాంటి వివక్ష వచనాలు మన నిత్య జీవితంలో తరుచుగా ఉంటాం. కుల, మత, వర్గ, వర్ణ, జాతి, లింగ,హెచ్‌ఐవి/ఏయిడ్స్ అనారోగ్య వివక్షలు నేటి డిజిటల్ యుగంలో కూడా కొనసాగడం విచారకరం. విశ్వవ్యాప్తంగా విస్తరించిన వివక్ష విష వృక్షాలను కూకటివేళ్లతో పెకిలించడానికి యుఎన్‌ఏఐడిఎస్ నేతృత్వంలో 2014 నుంచి ప్రతి ఏట 01 మార్చిన "జీరో డిస్క్రిమినేషన్ డే" లేదా "శూన్య వివక్ష దినం" లేదా "వివక్ష రహిత దినం"పాటించుట ఆనవాయితీగా మారింది.
శూన్య వివక్ష దినం-2026 ఇతివృత్తం:
2026 శూన్య వివక్ష లేదా వివక్ష రహిత దినం ఇతివృత్తంగా "ప్రజా శ్రేయస్సే ప్రథమం (పీపుల్ ఫస్ట్)" అనే అంశాన్ని తీసుకోవడం జరిగింది. విశ్వమానవాళి చేయి చేయి కలిపి మానవ హారం పడుతూ వివక్ష భావనలను మంట కలపడానికి కృషి చేయాలి. పక్షపాతాలు, సామాజిక కళంకాలు, అన్యాలకు వ్యతిరేకంగా కూడా ప్రచారం చేయడం జరుగుతుంది. వ్యక్తులు, సంఘాలు, ప్రభుత్వాలు, ఎన్జీవో సంస్థలు, యువజన సంఘాలు లాంటివి పరస్పర సహకారంతో ముందుకు సాగితే వివక్ష తొలగి పోవడం జరుగుతుంది.
శూన్య వివక్ష సమాజ స్థాపనకు మార్గాలు:
శూన్య వివక్ష దినం వేదికగా అన్ని వర్గాల పౌరులను గౌరవంగా చూసుకోవడం, మానవ హక్కులను కాపాడుకోవడం, మర్యాదలను నిలుపుకోవడం, పని ప్రదేశాల్లో వివక్ష, విద్య/ఆరోగ్య,/ఉద్యోగాల్లో అసమానతలు, లింగ అసమానతలను చెరిపేయడం, వివక్ష నిర్మూలన చట్టాలను కఠినంగా అమలుచేయడం లాంటి అంశాలను చర్చించడం జరుగుతుంది. వివక్ష అనే దురాచారాల పట్ల అవగాహన కల్పించడం, సమానత్వ భావనలను కాపాడడం, అన్ని వర్గాల ప్రజలను జాగృత పరచడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది పౌర సమాజాన్ని జాగృత పరచి శూన్య వివక్ష లేదా వివక్ష రహిత ప్రపంచ మానవ సమాజాన్ని సృష్టించుకుందాం, వివక్షకు వ్యతిరేకంగా గళాలను వినిపిద్దాం.

డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి

## కేంద్రమంత్రి బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత ,స్థాయి చల్లా హరి శంకర్ కు లేదు...

### రెండు చోట్ల పోటీ చేసిన నిన్ను ప్రజలు ఛీ కొట్టిన బుద్ధి రాలే.....
### జనం గుండెల్లో బిజెపి ఉంది.. బండి సంజయ్ ఉన్నారు...
### బండి సంజయ్ పై అవాకులు చేవాకులు పేలితే ఖబర్దార్....
### బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్.....



**కరీంనగర్ :** కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గురించి మాట్లాడే నైతిక అర్హత, స్థాయి బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు చల్లా హరి శంకర్ కు లేదని, ఆయన స్థాయిని మించి విమర్శలు చేసి అవాకులు చేవాకులు పేలితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని , నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు హరిశంకర్ ఖబర్దార్ అని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ ఘాటుగా హెచ్చరించారు. శనివారం రోజున కరీంనగర్లోని మైత్రి హోటల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సోమిడి వేణు ప్రసాద్ పై వ్యాఖ్యలు చేశారు. మహాశక్తి అమ్మవార్ల ఆశీస్సులు దయ పుష్కలంగా ఉండి, ధర్మబద్ధంగా బండి సంజయ్ ఉండబట్టే రెండుసార్లు కరీంనగర్ ప్రజలు ఆయనను ఆశీర్వదించి ఎంపీగా గెలిపించారని తెలిపారు. జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లు కలిసి ఎన్ని కుట్రలు , కుతంత్రాలు చేసిన బండి సంజయ్ అన్నీ తానై బిజెపి కార్పొరేటర్ల విజయంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. ముఖ్యంగా మహిళలు రాజకీయంగా ఎదగడానికి బండి సంజయ్ మంచి అవకాశం ఇచ్చారని, వాళ్లందర్నీ కార్పొరేటర్ లుగా గెలిపించడానికి సంజయ్ ఎంతో శ్రమించారని, నేడు 19 మంది మహిళా కార్పొరేటర్లను చేసిన ఘనత బండి సంజయ్ దేన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ పనితనం గురించి, ఆయన చేస్తున్న అభివృద్ధి గురించి కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ నాయకులకు అర్థమైతే లేదన్నారు. మెదడు ఉన్నోళ్లకు చెప్తే అర్థమవుతుంది కానీ మెదడు లేని వాళ్లకు ఎంత చెప్పినా అర్థం కాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కరీంనగర్ పార్లమెంటులో బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులపై ఓ పుస్తకమే రిలీజ్ చేశారని, ఆ పుస్తకం చదివితే బండి సంజయ్ ఏం చేశారూ. కేంద్రం కరీంనగర్ కోసం ఏం చేసినదనేటోళ్లకు కొద్దిగా నైనా జ్ఞానం వస్తుందన్నారు. ముందుగా బండి సంజయ్ కుమార్ గురించి అనవసర వ్యాఖ్యలు చేస్తున్న టిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆ బుక్కును పూర్తిగా చదివి బండి సంజయ్ ఇన్నేళ్లలో ఏమేమి పనులు చేయించారో అనే విషయాన్ని తెలుసు కోవాలని,అవసరమైతే ఆయనకు బుక్కు పంపిస్తామ న్నారు. అసలు చల్ల హరి శంకర్ ను జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రెండు చోట్ల ఘోరంగా ఓడగొట్టిన ఇంకా బుద్ధి రాలేదన్నారు. బిఆర్ఎస్ నాయకులను ప్రజలు ఛి కొడుతున్న బుద్ధి రావడం లేదనీ,ఇంకా గాలి మాటలు మాట్లాడుతూ ప్రజల్లో మరింత చులకన అవుతున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం సంజయ్ చేస్తున్న కృషిని ప్రధాని మోదీ గుర్తించారనీ, క్యాబినెట్లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కి అవకాశం ఇచ్చారని, దేశ నాయకులకు బండి సంజయ్ గురించి అర్థమైంది కానీ, కరీంనగర్లో ఉన్న నాయకులకు అర్థం కాకపోవడం దౌర్భాగ్యమన్నారు. కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ అభివృద్ధి చెందిందా...? అప్పటి బిఆర్ఎస్ కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు ఇచ్చిందా అనే విషయాన్ని టిఆర్ఎస్ నేతలకు దమ్ముంటే స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్మార్ట్ సిటీ కింద పనుల కోసం కేంద్రం తన వాటా డబ్బులు ఇస్తే... అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వం తన వాటా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు . కరీంనగర్ మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిధులు ఏమైనా కేటాయించిందా అనే విషయంపై టిఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అబద్ధాలు చెబితే గెలవలేదని, ప్రజల మనసులో ఉంటే బీజేపీ పై , కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్, బండి సంజయ్ పై ఉన్న నమ్మకంతోనే బల్దియాలో విజయం సాధించామన్నారు.. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి విఆర్ఎస్ ఇచ్చారన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ చీఫ్ , మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏకైక కూతురు కల్వకుంట్ల కవిత నే బిఆర్ఎస్ పార్టీ నమ్మకద్రోహ మైన పార్టీగా , అవినీతి పార్టీ అని గగ్గోలు పెడుతుంటే బిఆర్ఎస్ నేతలు ముందు వాటికి సమాధానం చెప్పకుండా, బిజెపిపై వ్యాఖ్యలు చేయడానికి సిగ్గు ఉండాలన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయ డమే లక్ష్యంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంకల్పం తో ఉన్నారని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో కరీంనగర్ నగరపాలక సంస్థకు మరింత అభివృద్ధి చేసే దిశలో ఉన్న కేంద్ర మంత్రి సంజయ్ పై ఇకపై బి ఆర్ ఎస్ నేతలు అనవసర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన ఘాటుగా హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్నం ప్రకాష్, తాటి ప్రభావతి, గాజె శివరామ్, మేకల వెంకటేశ్, భూపతి రవీందర్, బండ రమణ రెడ్డి, దేవసాని సరస్వతి, కర్రి అనిల్, కోలిపాక శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ తదితరులు పాల్గొనారు...

## ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం మీ సొంతం

- 10వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి
- అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతుల ప్రోత్సాహకం
- పటాన్ చెరులోనే కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు
- ఉద్యోగాల కల్పన కోసం అన్ని వసతులతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల
- 14 వేల మంది పదవ తరగతి విద్యార్థులకు సొంత నిధులచే పరీక్షా సామాగ్రి పంపిణీ





**రామచంద్రాపురం :** ఆత్మవిశ్వాసంతో చదివితే విజయం మన సొంతం అవుతుందని, పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికబద్ధంగా చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని 10వ తరగతి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో తన సొంత నిధులతో పదోతరగతి విద్యార్థుల కోసం తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ ప్రేరణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులతో మోటివేషనల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇలాంటి సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు ప్రణాళిక బద్ధంగా చదివేందుకు ఈ తరగతులు ఎంతగానో ఉపకరిస్తున్నాయని తెలిపారు. చదువు అంటే కేవలం ర్యాంకులు ఒక్కటే కాదని, ప్రతి విద్యార్థి చదువుతోపాటు నైతిక విలువలు, మానసిక సామర్థ్యం, శారీరక ధారుడ్యం పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం మండల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సొంత నిధులతో నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామని తెలిపారు. విభిన్న సంస్కృతులకు నిలయమైన పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో పటాన్ చెరులో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడం జరిగిందని గుర్తు చేశారు. ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలో పారిశ్రామిక రంగానికి అవసరమైన ఉద్యోగులను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వంతో చర్చించి పాలిటెక్నిక్ కళాశాల సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆధునిక వసతులతో అత్యాధునిక ల్యాబ్ సైతం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారులు రాములు, సుధాకర్, మండల విద్యాధికారి పీపీ రాథోడ్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మధు, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, నర్రా బిక్షపతి. ఐలేష్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువు శుభ్రత కార్యక్రమం...









**(పటాన్ చెరు):** తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం తెల్లాపూర్ గ్రామంలోని మేళ్లచెరువు శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాల్లోని చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి పటాన్ చెరు ఉప కమిషనర్ జ్యోతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ గారి రమణ మాట్లాడుతూ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా చెరువుల్లోకి మురుగు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా చెరువుల పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. చెరువు పరిసరాల ప్రాంతాల్లో చెత్త వేయకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ చెరువు శుభ్రత కార్యక్రమంలో గేటెడ్ కమ్యూనిటీ కాలనీవాసులు పాల్గొనడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ప్రతినిధులు దీప్తి, రవి, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ప్రమాణ-2026

**- అలరించిన సాంకేతిక, సాంస్కృతికోత్సవాలు**
**- విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం**

**పటాన్ చెరు :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో, ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన వార్షిక సాంకేతిక-సాంస్కృతికోత్సవాలు (ప్రమాణ-2026) శనివారం నిర్వహించిన ఈడీఎం-డీజే నైట్ తో విజయవంతంగా ముగిశాయి. ఈ రెండు రోజుల వేడుకకు విద్యార్థులు, ఇతరుల నుంచి అద్భుతమైన స్పందన కనిపించింది. గీతం హైదరాబాదు ప్రాంగణాన్ని సాంకేతిక, సృజనాత్మక, సాంస్కృతిక వ్యక్తీకరణ యొక్క శక్తివంతమైన సంగమంగా మార్చింది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను ప్రమాణ-2026ను లాంఛనంగా ప్రారంభించి, విద్యార్థులను ఉన్నతాశయాల వైపు ప్రేరేపించేలా స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ప్రసిద్ధ భారతీయ సినిమా దర్శకుడు, స్క్రీన్ రైటర్ హరీష్ శంకర్ కూడా విద్యార్థులను తమ కలలను ఆసక్తి, ధైర్యంతో అనుసరించాలని ప్రేరేపిస్తూ ఉత్సాహభరిత, ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. గ్రాండ్ ఆటో ఎక్స్ పోతో ఆరంభమైన ప్రమాణ-2026, విద్యార్థుల ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలకు నెలవుగా మారింది. సాంస్కృతిక సాయంత్రాలలో ది డెక్కన్ ప్రాజెక్ట్, హెడ్ లైనర్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రఖ్యాత నేపథ్య గాయని గీతా మాధురి తన శ్రావ్యమైన గాత్రవిన్యాసంతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు. తరువాత హై-ఎనర్జీ డీజే యువతతో చిందులేయించింది. ఇక ముగింపు వేడుక మరింత






శోభాయమానంగా మారి విద్యార్థుల కేరింతలతో మార్మోగిపోయింది. కాశ్యప్ ది మ్యూజికల్ సెన్సేషన్, డీజే స్వాట్రెక్స్ ల అద్భుతమైన ప్రదర్శనతో గ్రాండ్ ఫినాలే ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, మరపురాని ఈడీఎం అనుభూతిని అందించింది. నృత్యం, సంగీతం, స్కిట్లు, సాంస్కృతిక యుద్ధాలతో ఉన్నత స్థాయి పోటీలు విద్యార్థులకు వారి ప్రతిభ, సృజనాత్మకతను ప్రదర్శించడానికి అసాధారణమైన వేదికను అందించింది. హైదరాబాదు చుట్టుపక్కల కళాశాలల నుంచి విద్యార్థులను ప్రమాణ-2026 ఆకర్షించి, వారిలో ఆరోగ్యకరమైన పోటీ, సహకార స్ఫూర్తిని పెంపొందించింది. గీతం హైదరాబాద్ నాయకత్వం ఖచ్చితమైన ప్రణాళిక, తిరుగులేని మద్దతు ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడానికి దోహదపడింది. ప్రమాణ-2026తో, గీతం మరోసారి ఆవిష్కరణ, ప్రతిభ, సమగ్రాభివృద్ధిని పెంపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించడమే గాక, సృజనాత్మకత, శ్రేష్ఠతకు కేంద్రంగా




తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది.

# మానవాళి జీవనశైలిని సమూలంగా మార్చిన సైన్స్ అండ్ టెక్నాలజీ - కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, రచయిత, విశ్రాంత ప్రిన్సిపల్

**పటాన్ చెరు :** డిజిటల్-ఏఐ యుగంలోని మానవుడి జీవన విధానాన్ని సైన్స్ అండ్ టెక్నాలజీ సమూలంగా, సులభతర శైలిలోకి మార్చి వేస్తూ ప్రపంచాన్ని కుగ్రామంగా రూపొందించడం జరిగిందని ప్రముఖ రచయిత, కాలమిస్ట్, విశ్రాంత ప్రిన్సిపాల్ లయన్: కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో కెమిస్ట్రీ-ఫిజిక్స్ విభాగాలు పెద్ద ఎత్తున నిర్వహించిన జాతీయ సైన్స్ డే ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో భారతీయ మహిళలు తక్కువగా ఉన్నారని, నేటి యువతులు ఈ రంగాన్ని ఎంచుకొని పరిశోధనలు చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. 1901 నుంచి ప్రతి ఏట ఇస్తున్న నోబెల్ బహుమతుల జాబితాలో మహిళలు 7 శాతం మంది మాత్రమే ఈ బహుమతులు పొందడం విచారకరమని అన్నారు. నేటి మహిళలు యూనివర్సిటీ విద్యలో అత్యున్నత శిఖరాలకు చేరి ప్రపంచ మానవాళి దృష్టిని ఆకర్షించాలని సూచించారు. నేటి యువత విద్యతో పాటు వ్యక్తిగత, వృత్తి సంబంధ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, తద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ప్రొఫెసర్ వరలక్ష్మి మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ వల్ల





అపార ప్రయోజనం కలిగితున్నప్పటికీ వీటిని దుర్వినియోగం చేయడం వల్ల నష్టాలు కూడా వస్తున్నాయని తెలిపారు. ఈ




సందర్భంగా డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి దాదాపు రూ : 25, 000/ విలువైన తన వ్యక్తిగతమైన కెమిస్ట్రీ పుస్తకాలను కళాశాల లైబ్రరీకి అందించారు. ఈ సమావేశంలో కెమిస్ట్రీ, ఫిజిక్స్ విభాగాధిపతులు శ్రీనివాస్ రెడ్డి, డా మురళితో పాతు అధ్యాపకులు, 200లకు పైగా విద్యార్థినులు పాల్గొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలకు బహుమతులు ప్రధానం చేశారు.

# ఎన్టీఆర్ భరోసా జీవితానికి ఒక భరోసా అని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ పేర్కొన్నారు

**ఏలూరు :** శనివారం జంగారెడ్డిగూడెం మండలం కట్టపొదలగూడెం, అమ్మపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వృద్ధులు వితంతువులు వికలాంగులకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ పంపిణీ చేశారు.వృద్ధాప్య దశలో ఉన్న వారికి, వికలాంగులకు, వితంతు మహిళలకు ఇతరులపై ఆధారపడకుండా ఈ పెన్షన్ వారి జీవితానికి భరోసా ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కూటమి నాయకులు,ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# శ్రీ చైతన్య శ్రీ చక్ర భవన్ (ఐపిఎల్ బ్రాంచ్ )పాఠశాల



**సిద్దిపేట.** పాఠశాల నందు నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో విద్యార్థులు తమ ప్రతిభకు అనుగుణంగా వివిధ రకాలైన ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ మధుసూదన్ గారు, త్రీ టౌన్ C I లక్ష్మీ బాబు గారు, మరియు సిఐ శ్రీధర్ గౌడ్ గారు, విద్యార్థుల యొక్క ప్రాజెక్టులను పరిశీలించి మరిన్ని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే విధంగా విద్యార్థులకు సూచనలు, సలహాలు తెలియజేస్తూ ప్రోత్సహించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గారు, AGM మధుసూదన్ రెడ్డి గారు, కోఆర్డినేటర్ రాంబాబు గారు, ×జ-అజూశ్రీ ఇన్చార్జి అనిల్ గారు,IPL ఇన్చార్జి బాలకృష్ణారెడ్డి గారు,జ- బ్యాచ్ ఇన్చార్జి శ్రీకాంత్ గారు, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ప్రేమిస్తున్నానని నటించి... మోసం చేసిన ఘనుడు... మద్దతు తెలిపిన తల్లి

## నిందితుల అరెస్ట్: కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్



**కరీంనగర్ :** తనతో పాటు ఉద్యోగం చేస్తున్న అమాయకురాలి ని ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి మోసం చేసిన నిందితున్ని అతని తల్లిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. అభ శుభం తెలియని దళిత యువతిని లోబర్చుకునేందుకు ప్రేమించినట్టుగా నటించారన్న ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపి కటకటాలకు పంపించామని కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు. సంఘటనా వివరాల్లోకి వెళ్తే... మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ యువతి కరీంనగర్ సమీపంలోని చల్మెడ హస్పిటల్ లో గత కొంత కాలంగా ఉద్యోగం చేస్తున్నారు. ఇదే హస్పిటల్ లో ఆరోగ్య శ్రీలో డాటా ఎంట్రీ ఆపరేటర్ గా పని చేస్తున్న బాగోతం రాకేష్ (24)తో ఏర్పడిన పరిచయంతో తాను ప్రేమిస్తున్నానని సదరు యువతిని నమ్మించాడు. గత సెప్టెంబర్ నెలలో మాట్లాడుకుందామని చెప్పిన బాగోతం రాకేష్ బాధితురాలిని తన ఇంటికి తీసుకవెళ్లి ఆమెను శారీరంగా వాడుకున్నాడు. భవిష్యత్తులో పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం కదా అని నమ్మించిన రాకేష్ ఆమె వద్దన్నా వినకుండా పలు మార్లు ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఈ విషయం గురించి రాకేష్ తల్లి పద్మకు బాధితురాలు వివరించగా వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు కదా అని కొడుకు చర్యలకు సానుకూలంగా మాట్లాడింది. గత సంవత్సరం నవంబర్ నెలలో గర్భం దాల్చిన బాధితురాలు తనను పెళ్లి చేసుకోవాలని రాకేష్ ను అడగగా అతను కొన్ని ట్యాబ్లెట్స్ తీసుకవచ్చి వాటిని వేసుకోవాలని లేనట్టయితే చంపేస్తానని బెదిరించాడు. ట్యాబ్లెట్లు వేసుకుంటేనే పెండ్లి చేసుకుంటానని నమ్మబలికిన రాకేష్ గురించి అతని తల్లి పద్మకు చెప్పుకోగా కులం పేరుతో దూషిస్తూ... నిన్ను నా కొడుకు ఎలా పెళ్లి చేసుకుంటాడనుకున్నావంటూ దుర్భాషలాడింది. ఈ మేరకు బాధితురాలు కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డికి పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. అట్రాసిటీ కేసుతో పాటు అత్యాచారం కేసుకు సంబంధించిన పూర్తి విచారణ జరిపిన అనంతరం బొమ్మకల్ గ్రామానికి చెందిన తల్లి కొడుకులు పద్మ, రాకేష్ లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్టు ఏసీపీ విజయ్ కుమార్ తెలిపారు.

# దుండగుల దాడిలో గాయపడిన అప్పారావు ను పరామర్శించిన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్.





**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 28 :** జంగారెడ్డిగూడెం పట్టణంలో తెల్లవారుజామున ఒక ఇంటి కాపలా కాస్తున్న వాచ్మెన్ అప్పారావును గుర్తు తెలియని కొందరు అతనిపై దాడి చేసి విచ్చక్షణారహితంగా గాయపరిచిన సంఘటన తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ హుటా హుటిన చికిత్స పొందుతున్న మమత ఆసుపత్రికి వెళ్లి బాధితుని కుటుంబ సభ్యులను పరామర్శించారుసంఘటనపై దర్యాప్తు జరిపి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పోలీసులు ఆదేశించారు.

# పింఛన్ రూపంలో ప్రజల చేతికి చేరిన ప్రభుత్వ భరోసా!సంక్షేమం, అభివృద్ధి, పారదర్శకత -- సంక్షేమ పింఛన్లతో సమాజానికి అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం.సీఎం చంద్రబాబు సంకల్పం ఫలితం...ఎన్టీఆర్ భరోసా పింఛన్లు





**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 28 :** జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొని లబ్ధిదారు లకు స్వయంగా పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సంకల్పబలం ఫలితంగానే ఎన్టీఆర్ భరోసా పథకం సమర్థ వంతంగాఅమలవుతోందని తెలిపారు. వృద్ధులు, విధవులు, దివ్యాంగులు వంటి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలిచి నిజమైన సామాజిక భద్రతను కల్పిస్తోందని పేర్కొన్నారు.సంక్షేమం, అభివృద్ధి, పారదర్శకత అనే మూడు సూత్రాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రతి ఇంటికీ ప్రభుత్వ భరోసా చేరాలనే లక్ష్యంతో పథకాలు అమలు అవుతున్నాయని ఆయన వివరించారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు తమ వంతు కృషి కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగా మంజూరైన మూడు వితంతు పింఛన్లు, రెండు దివ్యాంగ పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం గౌరవరం ఎస్సీ కాలనీకి వెళ్లి, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కట్ట వెంకట నరసింహారావు ముత్తవరపు వెంకటేష్ సయ్యద్ జాన్ బాషా కొప్పుల నాగేశ్వరరావు బాజీని ధనం మూర్తి మర్రి గోపిరాజు దుగ్గిరాల మహేష్ బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు

# తొలిసారి రంజీ ట్రోఫీ కైవసం చేసుకున్న జమ్మూకశ్మీర్



**• 67 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ట్రోఫీ కైవసం**

జమ్మూ కశ్మీర్ రంజీ టీమ్ చరిత్ర సృష్టించింది. 67 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తొలి రంజీ ట్రోఫీని కైవసం చేసుకుంది. శనివారం కర్ణాటకతో ఫైనల్ మ్యాచ్ డ్రాగా ముగియడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన జమ్మూ కశ్మీర్‌ను విజేతగా ప్రకటించారు. 1959-1960లో రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేసిన జమ్మూ కశ్మీర్.. తన 67 ఏళ్ల దేశవాళీ చరిత్రలో రంజీ ట్రోఫీ ఫైనల్ చేరడం.. గెలవడం ఇదేతొలిసారి. ఈ చరిత్రాత్మక క్షణాల్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రత్యక్షంగా వీక్షించారు. జమ్మూ కశ్మీర్ క్రికెట్ మాజీ డైరెక్టర్, బీసీసీఐ ప్రెసిడెంట్ మిథున్ మన్హాస్ ఈ మ్యాచ్‌ను తొలి రోజు నుంచే దగ్గరుండి చూశాడు. 2025-26 సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన జమ్మూ కశ్మీర్.. ఫైనల్లోనూ కర్ణాటకను మట్టికరిపించింది. కర్ణాటకలోని హుబ్లి వేదికగా జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జమ్మూ కశ్మీర్ 584 పరుగులు భారీ స్కోర్ చేసింది. శుభమ్ పుండిర్(121) సెంచరీతో రాణించగా.. యవెర్ హసన్(88), కెప్టెన్ పరాస్ డొగ్రా(70), అబ్దుల్ సమద్(61), వధావన్(70), సాహిల్ లోత్రా(72) హాఫ్ సెంచరీలతో రాణించారు. కర్ణాటక బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(5/99) ఐదు వికెట్లతో సత్తా చాటాడు.అనంతరం కర్ణాటక 93.3 ఓవర్లలో 293 పరుగులకు ఆలౌటైంది. మయాంక్ అగర్వాల్(266 బంతుల్లో 21 ఫోర్లతో 160) ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆకీబ్ నబీ(5/54) ఐదు వికెట్లు తీయగా.. సునీల్ కుమార్(2/51), యుధ్వీర్ సింగ్(2/55) రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం జమ్మూ కశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌లో 342/4 స్కోర్ వద్ద డిక్లేర్ ఇవ్వడంతో ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో కర్ణాటక కెప్టెన్ డ్రాకు అంగీకరించాడు. దాంతో టోర్నీ రూల్స్ ప్రకారం తొలి ఇన్నింగ్స్‌లో 291 పరుగుల ఆధిక్యాన్ని సొంతం చేసుకున్న జమ్మూ కశ్మీర్‌ను విజేతగా ప్రకటించారు. బారుముల్ల ఎక్స్‌ప్రెస్ ఆకిబ్ నబీ 60 వికెట్లతో జమ్మూ కశ్మీర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 10 మ్యాచ్‌ల్లో 12.56 సగటుతో అతను ఈ ఫీట్ సాధించాడు. బ్యాటింగ్‌లో 245 పరుగులు చేసిన ఆకిబ్ నబీకి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు దక్కింది. రంజీ ట్రోఫీ 2025-26లో విజేతగా నిలిచిన జమ్మూ కశ్మీర్‌కు బీసీసీఐ తరఫున 5 కోట్ల రూ.ల ప్రైజ్ మనీ అందనుంది. రన్నరప్ జట్టుకు కూడా 3 కోట్ల రూపాయల నజరానా దక్కనుంది.




# డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైన టీమిండియా

**• వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ సిద్ధం**

**• నేడు కోల్‌కతా వేదికగా వెస్టిండీస్‌తో మ్యాచ్**

**• గెలుపే ప్రధాన లక్ష్యంగా బరిలోకి ఇరు జట్లు**

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైంది. తమ ఆఖరి సూపర్-8 పోరులో భాగంగా నేటి(ఆదివారం) రాత్రి కోల్‌కతా వేదికగా జరిగే మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్లకు ఈ మ్యాచ్ క్వార్టర్ ఫైనల్ లాంటిది. ఇందులో గెలిచిన జట్టు సెమీస్ చేరనుండగా.. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరు జట్లు గెలుపే లక్ష్యంగా సిద్ధమవుతున్నాయి.గత టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత ఇరు జట్లు ఒక్కసారి కూడా తలపడలేదు. ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో టీమిండియాను చివరిసారిగా ఓడించిన ఏకైక జట్టు కూడా వెస్టిండీస్. 2023 ఆగస్టులో భారత్‌పై విండీస్ టీ20 సిరీస్ గెలిచింది. అనంతరం భారత్ ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. గత మూడేళ్లుగా ఇరు జట్లలో చాలా మార్పులు జరిగాయి. భారత్ బలం రెట్టింపు అవ్వగా.. వెస్టిండీస్ కూడా పటిష్టంగా మారింది. ఈ మెగా టోర్నీలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన జట్టుగా వెస్టిండీస్ ఉంటే.. ఆ జట్టు కంటే 3 సిక్స్‌ల తక్కువతో రెండో స్థానంలో టీమిండియా ఉంది.అయితే బలబలాల పరంగా టీమిండియానే హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. విండీస్ కంటే భారత బౌలింగ్ విభాగం బలంగా ఉంది. మిస్టరీ స్పిన్‌తో పాటు వరల్డ్ క్లాస్ పేస్ బౌలర్లు ఉన్నారు. అయితే తమదైన రోజున విండీస్ ఆపడం ఎంత పెద్ద జట్టుకైనా కష్టం.ఈ కీలక పోరుకు టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రత్యర్థి జట్ల ఆఫ్ స్పిన్ మంత్రానికి చెక్ పెట్టేందుకు సంజూ శాంసన్ బరిలోకి దించుతూ టీమిండియా మేనేజ్‌మెంట్ రచించిన వ్యూహం ఫలించింది.



# గవాస్కర్ వరల్డ్ కప్ ఫేవరెట్ల లిస్టులో కనిపించని భారత్

టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుతున్న కొద్దీ అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో పెను సంచలనం రేపుతున్నాయి. ఈసారి కప్పు గెలిచే ఫేవరెట్ జట్ల జాబితా నుంచి ఆయన టీమిండియాను పూర్తిగా పక్కన పెట్టేశారు. భారత్ సెమీఫైనల్ రేసులో ఉన్నప్పటికీ, టైటిల్ నెగ్గే సత్తా మాత్రం ప్రస్తుతానికి ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లకే ఉందని గవాస్కర్ కుండబద్దలు కొట్టారు. సొంత గడ్డపై జరుగుతున్న టోర్నీలో భారత్‌కు మద్దతు ఇవ్వకుండా, గవాస్కర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత సూపర్ 8 పరిస్థితులను గమనిస్తే.. భారత్, వెస్టిండీస్ జట్లు సెమీస్ బెర్త్ కోసం హోరాహోరీగా పోరాడుతున్నాయి. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగబోయే భారత్-వెస్టిండీస్ మ్యాచ్ సెమీస్ దిశగా అత్యంత కీలకం కానుంది. అయితే గవాస్కర్ మాత్రం సౌతాఫ్రికా, ఇంగ్లాండ్ జట్ల బౌలింగ్, బ్యాటింగ్ డెప్త్ చూసి ముగ్ధులయ్యారు. ముఖ్యంగా సౌతాఫ్రికా ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా దూసుకుపోతోంది. గ్రూప్ దశలో కెనడా, ఆఫ్ఘనిస్థాన్, న్యూజిలాండ్ వంటి జట్లను ఓడించి, సూపర్ 8లో భారత్, వెస్టిండీస్‌లపై కూడా విజయం సాధించి సెమీస్‌లో పాగా వేసింది. ఇక ఇంగ్లాండ్ జట్టుపై గవాస్కర్ ప్రశంసలు కురిపిస్తూ.. ఆ జట్టులో స్పిన్, పేస్ బౌలింగ్ విభాగం చాలా పటిష్టంగా ఉందని అభిప్రాయపడ్డారు.




# అక్షర్ పటేల్, అర్ష్‌దీప్‌లపై నెటిజన్ల ఆగ్రహం

టీమిండియా స్టార్ క్రికెటర్ రింకూ సింగ్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొన్న వేళ, సహచర ఆటగాళ్ల ప్రవర్తన ఇప్పుడు సోషల్ మీడియాలో పెను దుమారం రేపుతోంది. లివర్ క్యాన్సర్‌తో పోరాడుతూ రింకూ తండ్రి ఖాన్‌చంద్ సింగ్ శుక్రవారం (ఫిబ్రవరి 27) కన్నుమూశారు. తండ్రి మరణ వార్త విన్న వెంటనే రింకూ సింగ్ చెన్నైలో ఉన్న జట్టును విడిచిపెట్టి, తన స్వగ్రామమైన అలీగఢ్‌కు చేరుకుని అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఒకవైపు రింకూ పుట్టెడు దుఃఖంలో ఉంటే, మరోవైపు భారత జట్టులోని కీలక ఆటగాళ్లైన అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్‌లు విమానంలో సరదాగా జోకులు వేసుకుంటూ రీల్స్ చేయడం అభిమానులకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది.వివరాల్లోకి వెళ్తే.. చెన్నైలో జింబాబ్వేతో మ్యాచ్ ముగించుకున్న భారత జట్టు, తదుపరి మ్యాచ్ కోసం కోల్‌కతాకు విమానంలో బయలుదేరింది. ఈ ప్రయాణంలో అక్షర్ పటేల్ తన స్నాప్‌చాట్ ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశాడు.



# ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ విజయం

**• సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు • 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ పై విజయం • కివీస్ సెమీఫైనల్ అవకాశాలు సంక్లిష్టం**

సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు చేసింది. తాజాగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గ్రూప్ 2లో సెమీస్ రేసు ఇంకా ఆసక్తికరంగా మారింది. కివీస్ నిర్దేశించిన 160 పరుగుల టార్గెట్‌ను ఇంగ్లాండ్ 6 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లో ఛేదించింది. టామ్ బంటన్ (33 పరుగులు) రాణించాడు. విల్ జాక్స్ (32 పరుగులు), రెహాన్ అహ్మద్ (19 పరుగులు, 7 బంతుల్లో) చివర్లో మెరుపులు మెరిపించడంతో ఉత్కంఠ పోరులో ఇంగ్లిష్ జట్టు విజయం సాధించింది. కివీస్ బౌలర్లలో రచిన్ 3, మ్యాట్ హెన్రీ, లాకీ ఫెర్గ్యూసన్, గ్లెన్ ఫిలిప్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా ఓటమితో కివీస్ సెమీఫైనల్ అవకాశాలు అత్యంత సంక్లిష్టం అయ్యాయి. సూపర్ 8లో ఒక్కో విజయం, ఓటమి (మరో మ్యాచ్ రద్దు)తో న్యూజిలాండ్ మూడు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ ఫలితంతో పాకిస్థాన్ సంతోషంగా ఉంది. కివీస్ ఓడడంతో పాక్ సెమీస్ రేస్‌లో ఉంది. రేపు శ్రీలంకతో జరగనున్న మ్యాచ్‌లో పాక్ భారీ తేడాతో నెగ్గితే సెమీస్‌కు అర్హత సాధిస్తుంది. ప్రస్తుతం కివీస్ రన్‌రేట్ ం1.390 (3 పాయింట్లు)తో ఉండగా, పాకిస్థాన్ -0.461 (1 పాయింట్) మూడో ప్లేస్‌లో ఉంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (39 పరుగులు), టిమ్ (35 పరుగులు) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, విల్ జాక్స్, రెహాన్ అహ్మద్ తలో 2, లియామ్ డాసన్ 1 వికెట్ దక్కించుకున్నారు. తొలుత బౌలింగ్ అనంతరం బ్యాటింగ్‌లో అదరగొట్టిన విల్ జాక్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రస్తుత టోర్నీలోనే ఈ అవార్డును విల్ జాక్స్ మూడుసార్లు అందుకోవడం విశేషం. దీంతో సింగిల్ టీ20 వరల్డ్‌కప్ ఎడిషన్‌లో అత్యధికసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్న రెండో క్రికెటర్‌గా సికందర్ రజాతో సమానంగా నిలిచాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా మాజీ ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్ టాప్‌లో ఉన్నాడు. అతడు 2012 టీ20 ప్రపంచకప్ ఎడిషన్‌లో 4 సార్లు ఈ అవార్డు అందుకున్నాడు. ఈసారి ఆయా జట్లు గతంలోకంటే భిన్నంగా ఆలోచిస్తున్నాయి. ఈ క్రమంలోనే స్పిన్నర్లతో అత్యధిక ఓవర్లు బౌలింగ్ చేయిస్తున్నాయి. ఈ మ్యాచ్‌లోనూ ఇరుజట్లు ఎక్కువగా స్పిన్ బలాన్నే ప్రదర్శించాయి. ఓవరాల్‌గా 40 ఓవర్ల మ్యాచ్ (రెండు జట్ల బ్యాటింగ్ కలిపి)లో స్పిన్నర్లే మొత్తం 31 ఓవర్లు బౌలింగ్ చేయడం విశేషం. దీంతో టీ20 వరల్డ్‌కప్‌లో ఎక్కువ ఓవర్లు స్పిన్నర్లే బౌలింగ్ చేసిన మ్యాచ్‌గా భారత్- పాక్ మ్యాచ్‌తో సమంగా నిలిచింది.

# జట్టులో చేరనున్న రింకు సింగ్




టీమ్‌ఇండియా యంగ్ క్రికెటర్ రింకు సింగ్ జట్టుతో చేరనున్నట్లు తెలుస్తోంది. అనారోగ్యంతో శుక్రవారం తన తండ్రి మరణించారు. దీంతో రింకు తన సొంత ఊరికి వెళ్లాడు. అయితే రింకు మళ్లీ జట్టుతో చేరనున్నట్లు బీసీసీఐ వర్గాలు జాతీయా మీడియాతో వెల్లడించాయి. దీంతో తండ్రి చనిపోయిన మరుసటి రోజే దేశం కోసం ఆడేందుకు సిద్ధమైన రింకుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ఆయన కుటుంబానికి ధైర్యం ఇవ్వాలంటూ దేవుడిని ప్రార్థిస్తున్నారు. కాగా, ఇటీవల అనారోగ్యానికి గురైన రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. దీంతో రింకు రీసెంట్‌గా అత్యవసర పరిస్థితుల్లో జట్టును వీడాడు. అయితే బుధవారం సాయంత్రానికి భారత్ శిబిరంలో చేరాడు. కానీ జింబాబ్వే మ్యాచ్‌లో బరిలో దిగే ఛాన్స్ రాలేదు. అయితే శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో ఖాన్‌చంద్ తుది శ్వాస విడిచారు. ఇవాళ మధ్యాహ్నం అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ఇక ఆదివారం భారత్ కీలక మ్యాచ్ ఆడనుంది. ఈ వరల్డ్‌కప్‌లో సెమీస్ చేరాలంటే వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో తప్పక నెగ్గాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో రింకు జట్టులోకి వస్తున్నాడు. అతడికి తుది జట్టులోనూ చోటు దక్కే ఛాన్స్ ఉంది. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. కొంతకాలంగా ఖాన్‌చంద్ అడ్వాన్స్‌డ్ స్టేజ్ లివర్ క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. ఇటీవల ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. గత నాలుగు రోజులుగా వెంటిలేటర్‌పై ఉన్న ఆయన శుక్రవారం ఉదయం కన్నుమూశారు.రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ కార్మికుడిగా పనిచేశారు. కొడుకు క్రికెట్‌లోకి వచ్చిన తర్వాత కూడా కొంతకాలం అదే ప్రొఫెషన్‌లో కొనసాగారు. సింపుల్‌గా ఉండేవారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే రింకు క్రికెటర్ అయ్యాక సిలిండర్ డెలివరీ ఉద్యోగం మానేయాలని తన తండ్రిని పలుమార్లు కోరాడట. కానీ, దానికి ఆయన అంగీకరించలేదు.




# రణబాలి నుంచి ఎందయ్యా సామీ సాంగ్ విడుదల

టాలీవుడ్ కొత్త జంట రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందనలకి స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇచ్చారు రణబాలి మేకర్స్. వీరిద్దరూ జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రణబాలి'. ఈ సినిమాలో విజయ్ 'రణబాలి'గా, రష్మిక 'జయమ్మ'గా నటిస్తున్నారు. ఇటీవల వివాహబంధంలోకి అడుగుపెట్టిన వీరికి చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇస్తూ.. చిత్రంలోని రొమాంటిక్ మెలోడీ 'ఎందయ్య సామి' పాటను విడుదల చేశారు. ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన ఈ పాట వినగానే ఆకట్టుకునేలా ఉంది. తెలుగులో 'ఎందయ్య సామి', తమిళంలో 'ఎదయ్యా సామి', హిందీలో 'ఓ మేరే సాజన్' అంటూ ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు. పాటలో విజయ్, రష్మికల మధ్య కెమిస్ట్రీ మునుపటి 'గీత గోవిందం' రోజులను గుర్తు చేస్తోందని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (మమ్మీ ఫేమ్) కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం.

-----------



# హుషారు పిట్టలు నుంచి మంగళస్నానం పాట విడుదల

అన్ను మరియు వాసవి గణషన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిల్మ్స్ విడుదల చేస్తుండటంతో ట్రేడ్ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌కు భారీ స్పందన రాగా, తాజాగా ఈ చిత్రం నుంచి 'మంగళస్నానం' అనే హార్ట్ టచింగ్ ఎమోషనల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. పాట ఒక తండ్రి తన కూతురిని ఎంత అల్లారుముద్దుగా పెంచుకుంటారో, ఆమెపై ఎంతటి ప్రాణాన్ని పెట్టుకుంటారో అద్భుతంగా ఆవిష్కరించింది. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే విడదీయలేని అనుబంధానికి ఈ గీతం అద్దం పడుతోంది. ఎస్.ఎస్. చిరంజన్ హృద్యమైన సాహిత్యం అందించగా, యోగి సురేష్ మరియు విహా తమ గాత్రంతో ప్రాణం పోశారు. చరణ్ అర్జున్ అందించిన సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాట విడుదల సందర్భంగా దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 'తండ్రీకూతుళ్ల మధ్య ఉండే స్వచ్ఛమైన ప్రేమను ఈ పాటలో చూపించాం. ఈ సినిమా కేవలం యువతకే కాదు, తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక చక్కని కుటుంబ కథా చిత్రం.

# స్పిరిట్ నుంచి వివేక్ ఒబెరాయ్ లుక్ విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఓబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి.




# మార్చి 6న మృత్యుంజయ




టాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ జంటగా నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ' ట్రైలర్ తాజాగా విడుదలై ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. 'మ్యాన్ ఆఫ్ మాసెస్' జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్ర ట్రైలర్‌ను డిజిటల్ ప్లాట్‌ఫామ్ వేదికగా విడుదల చేసి చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. సుకుమార్ శిష్యుడు శ్రీ హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీవిష్ణు క్రైమ్ బ్యూరోలో ఉద్యోగం సంపాదించలేకపోయినా, తన టాలెంట్‌తో ఒక సంక్లిష్టమైన మిస్టరీని ఛేదించే ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. 'సామజవరగమన' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ కాంబినేషన్లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై మంచి క్రేజ్ నెలకొంది. కాళ భైరవ సంగీతం, లెజెండరీ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ పనితనం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటికే 'విష్ణు విన్యాసం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న శ్రీవిష్ణు, వారం రోజుల వ్యవధిలోనే మార్చి 6న 'మృత్యుంజయ'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ చిత్రం సస్పెన్స్ థ్రిల్లర్ ప్రియులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది

# వెంకటప్ప నాయుడుగా మోహన్ బాబు



కలెక్షన్ కింగ్ డాక్టర్ మోహన్ బాబు మరోసారి వెండితెరపై తన గంభీరమైన నటనతో అలరించబోతున్నారు. అజయ్ భూపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగపురం' అనే క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మోహన్ బాబు పోషిస్తున్న 'వెంకటప్పయ్య నాయుడు' పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో మోహన్ బాబు లుక్ ఎంతో పవర్ ఫుల్ గా, రాజసంతో ఉట్టిపడుతోంది. గర్వం, ధైర్యం కలగలిసిన ఒక గంభీరమైన పాత్రలో ఆయన కనిపించబోతున్నారని చిత్ర యూనిట్ పేర్కొంది. 'మహాసముద్రం', 'మంగళవారం' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్న దర్శకుడు అజయ్ భూపతి, మోహన్ బాబును ఒక సరికొత్త కోణంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంతో సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని వెండితెరకి పరిచయం కాబోతుండగా.. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాశా థడాని హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాతలు అశ్వినీదత్, జెమిని కిరణ్ ఈ చిత్ర నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నాడు.

-----------

# శ్రీవారి సన్నిధిలో అడివి శేష్, మృణాల్ ఠాకూర్.. కొత్త సినిమా కోసం పూజలు

యంగ్ హీరో
అడివి శేష్, నటి మృణాల్
ఠాకూర్ జంటగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'డకాయిట్'. ఈ సినిమా ప్రమోషన్లను చిత్రబృందం ఆధ్యాత్మికంగా ప్రారంభించింది. ఇందులో భాగంగా అడివి శేష్, మృణాల్ ఠాకూర్ శనివారం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి వచ్చిన ఈ జంట, తమ సినిమా విజయవంతం కావాలని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా అడివి శేష్ మాట్లాడుతూ... "ప్రతి సినిమా ఒక నమ్మకంతో చేసే ప్రయత్నమే. ఏళ్ల తరబడి కష్టపడి ఒక సినిమాను ప్రేక్షకుల చేతిలో పెడతాం. తిరుపతిలో ఈ ప్రయాణాన్ని ప్రారంభించడం సరైనదిగా అనిపించింది. ప్రమోషన్ల హడావుడిలోకి అడుగుపెట్టే ముందు కృతజ్ఞతతో ఆశీస్సులు తీసుకోవడం మాకు ముఖ్యం" అని తెలిపారు. అంతకుముందు తన మరో సినిమా విడుదల సందర్భంగా వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని కూడా శేష్ దర్శించుకున్నారు.

ఇటీవలే 'డకాయిట్' చిత్రం నుంచి 'రూబరూ' అనే రొమాంటిక్ పాటను విడుదల చేశారు. ఈ పాట గురించి శేష్ మాట్లాడుతూ... "సినిమాలోని భావోద్వేగాలను, పాత్రల మధ్య ఉన్న సున్నితమైన సంబంధాన్ని 'రూబరూ' పాట ఆవిష్కరిస్తుంది. అందుకే ఈ పాటతో ప్రమోషన్లు ప్రారంభించాం. ఈ చిత్రాన్ని ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని వివరించారు.

'డకాయిట్' చిత్రానికి షానియేల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలకమైన ప్రతినాయకుడి పాత్రలో నటిస్తుండగా, ప్రకాశ్ రాజ్, సునీల్, అతుల్ కులకర్ణి, జైన్ మేరీ ఖాన్, కామాక్షి భాస్కర్ల ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తనను మోసం చేసిన మాజీ ప్రియురాలిపై ప్రతీకారం తీర్చుకోవాలనుకునే ఒక ఖైదీ కథే ఈ చిత్రం. ప్రేమ, ద్రోహం, పగ వంటి అంశాలతో ఈ సినిమా ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది. తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించిన ఈ చిత్రానికి అడివి శేష్, షానియేల్ డియో కలిసి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా, త్వరలో పాన్-ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com